తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
7 నవంబర్ 2025
పేజీలు : 08



# తాటికొండ బీటి రోడ్డు గుంతలమయం

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- శంకుస్థాపన చేసి 7 నెలలు గడుస్తున్న ప్రారంభం కాని రోడ్డు పనులు
- తుఫాన్ తో మరింత దెబ్బ తిన్న రోడ్డు, కల్వర్టులు
- ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్న ప్రజలు
- తాటికొండ బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని కోరుతున్న ప్రజలు

**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 06 ( జనం సాక్షి ) : స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రం నుండి తాటికొండకు వెళ్లే బీటీ రోడ్డు మొత్తం గుంతలమయం కావడంతో కావడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన తుఫాన్ తో రోడ్డు గుంతలమాయం కావడంతో పాటు,వరద నీరు రోడ్ల పై వెళ్లడంతో కల్వర్టులు పూర్తిగాదెబ్బతిని ప్రమాదకరంగా మారాయి.ప్రతిరోజు ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుం దోనని ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సివస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.**





స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని నేషనల్ హైవే నుండి కొత్తపల్లి, తాటికొండ మీదుగా మల్లన్న గండి (తరిగొప్పుల రోడ్డు) వరకు బీటీ రోడ్డు (డబుల్ రోడ్డు) పనులకు ప్రభుత్వం15 కోట్లు మంజూరు చేయగా స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి 4 నెలలు కావస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ పను లు ప్రారంభించక పోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. తాటికొండ నుండి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రం వరకు ప్రతిరోజు మధ్యరాత్రి వరకు వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. బిఆర్ఎస్ ప్రభుత్వంలో గత పది సంవత్సరాల క్రితం నేషనల్ హైవే నుండి కొత్తపల్లి మీదుగా తాటికొండవరకు బీటీరోడ్డు వేశారు.అప్పటినుండి భీటీ రోడ్డు పనులు రెన్యువల్ చేయకపోవడంతో రోడ్డంతా గుంతలమాయమై అనేక ఇబ్బందులు పడుతున్నామ ని వాహనదారులు,ప్రయాణికులు తెలిపారు. ఈ రోడ్డు వెంబడి గతంలో నేషనల్ హైవే రోడ్డు పనులకు మట్టి తరలించేందుకు భారీ వాహనాలు రోడ్డుపై తిరగడంతో రోడ్డంతా మరింత గుంతలమయమై వాహనదారులు, ప్రయాణికులు ప్రతిరోజు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతూ ప్రాణాలను అరచేతి లో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. ఈ రోడ్డు బాగుంటే మండల కేంద్రంనుంచి తాటికొండ,కొత్తపెల్లి,జీబితండా, జిట్టె గూడెం మీదుగా నర్మెట, తరిగొప్పుల మండలాల కు, తాటికొండ నుండి కృష్ణాజిగూడెం, ఫతేపూర్, లింగంపల్లి మీదుగా హుస్నాబాద్ వెళ్లడానికి వీలుగా ఉంటుందని ప్రజలు తెలిపారు. నిత్యం 24 గంటలు ఏదో ఒక వాహనం ఈ రోడ్డుపై నడుస్తూనే ఉంటాయి. గతంలో అనేకసార్లు రోడ్డు బాగు చేయించాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్నప్పటికీ రోడ్డును ఎవరు పట్టించుకోలేదని గుంతల మాయమై న రోడ్డుపై వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నా మని, వాహనాలు తరచూ రిపేరుకు వస్తున్నాయని వాహనదారులు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు.రోడ్డుబాగు చేయించాలని ప్రజల కోరిక మేరకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి తో మాట్లాడి నేషనల్ హైవేనుండి కొత్తపల్లి, తాటికొండ మీదుగా మల్లన్న గండి (తరిగొప్పుల రోడ్డు)వరకు బీటీ రోడ్డు డబుల్ రోడ్ పనులకు ప్రభుత్వం నుండి 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు మిగతా 10లో..



## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 6(జనంసాక్షి):** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు.

ఈ గురువారం ఈవీఎం లను భద్రపరిచిన గోదాములను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ తనిఖీలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డుగా ఉన్న మొక్కలు తొలగింపు

- అసలే మూలమలుపు...ఆపై మొక్కల అడ్డు...! అనే వార్తకు స్పందించిన పంచాయతీ రాజ్ అధికారులు...
- పూర్తిస్థాయిలో తొలగించకపోవడంపై అసంతృప్తిగా వాహనదారులు

**మంగపేట నవంబర్06 (జనంసాక్షి) :** మూలమలుపుల భారీగా చెట్లు పెరిగి ప్రయాణంలో వాహనాలు కనిపించడం లేదంటూ ఏ సమయంలో ప్రమాదం పొంచి వస్తుందనే భయంతో బిక్కుబిక్కుమంటూ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామని వాహనదారులు ఆరోపిస్తున్న విషయాన్ని 'జనంసాక్షి' తన దినపత్రికలో నవంబర్ 6 ప్రచురించిన కథనంపై వెంటనే స్పందించిన పంచాయతీరాజ్ అధికారులు మండలంలోని బోరు నరసాపురం నుంచి చెరుపల్లి రోడ్డుమార్గం మధ్యలో ఉన్న మూలమలుపుల వద్ద పిచ్చి మొక్కలు భారీ ఎత్తున పెరిగిన మొక్కలను తొలగించారు. కానీ అవి పూర్తిస్థాయిలో తొలగించకుండా కొంతమేరకే చెట్లను తొలగించి చేతులు దులుపుకున్నారంటూ




అసలే మూలమలుపు...ఆపై మొక్కల అడ్డు
పొంచి ఉన్న ప్రమాదం

వాహనదారులు అసంతృప్తిని వ్యక్తపరిచారు. పూర్తిస్థాయిలో మూలమలుపుల వద్ద వాహనాల రాకపోకలు కనిపించే విధంగా పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు. ఈ మార్గం ద్వారానే సుమారు 6 గ్రామాల ప్రజలు మిగతా 10లో..

# అంగరంగ వైభవంగా అడెల్లి మహా పోచమ్మ ప్రతిష్టాపనోత్సవం

- నేడు నూతన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన
- కృష్ణ శిలలతో భక్తులను కనువిందు చేస్తున్న ఆలయం

**నిర్మల్ బ్యూరో, నవంబర్06,( జనంసాక్షి):** ఉత్తర తెలంగాణ జిల్లాల కల్పవల్లిగా, జిల్లా ఇలవేల్పుగా పూజలందుకుంటున్న అడెల్లి మహాపోచమ్మ పునఃప్రతిష్ఠాపనోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఈనెల 3 నుంచి ప్రారంభమైన ప్రతిష్టాపన ఉత్సవాలు శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట తో ముగుస్తాయి. ఈ ఐదు రోజులపాటు నిర్వహించిన పూజాధి కార్యక్రమాల్లో ప్రముఖ వేద పండితులు గురు మంచి చంద్రశేఖర శర్మ నేతృత్వంలో దాదాపు 25 మంది పూజారులు పాల్గొన్నారు. పునఃప్రతిష్ఠాపనలో అడెల్లి ఆలయం పలు విశేషతలను సంతరించుకుంది. ప్రధానంగా ఆలయ గర్భగుడి, అర్ధమండపాన్ని కృష్ణశిలలతో, ప్రాచీనరూపులో నిర్మించడం విశేషం.



### తమిళనాడు నుంచి..

అడెల్లి పోచమ్మ ఆలయ పునర్ నిర్మాణ ప్రక్రియ 2023లో ప్రారంభమైంది. అప్పటి దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సూచన మేరకు అమ్మవారి గర్భగుడిని కృష్ణశిలలతో నిర్మించాలని నిర్ణయించారు. ఆలయ నిర్మాణ కాంట్రాక్టును దక్కించుకున్న నిర్మల్ కు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో తొలిసారి



కృష్ణశిలలతో జిల్లాకేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయాన్ని నిర్మించారు. ఇదే అనుభవంతో అడెల్లిలోనూ అద్భుతమైన ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. 2024లో ఏడాదికాలంలో నిర్మాణ పనులు పూర్తిచేశారు. గర్భగుడి, అర్ధమండపాన్ని నిర్మించేందుకు తమిళనాడు నుంచి నల్లరంగులో ఉండే కృష్ణశిలలను తెప్పించారు. శిల్పి వెంకటేశన్ ఆధ్వర్యంలో ఇక్కడే శిల్పాలను, ఆకృతులను చెక్కి ఆలయంగా మలిచారు.

### ఏళ్లపాటు నిలిచేలా..

ఎప్పుడో వందల ఏళ్ల క్రితం నిర్మించిన ఆలయాలు మిగతా 10లో..

# పిఈటి సుజాతకు ఘన సన్మానం




**నల్లబెల్లి, నవంబర్ 06 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల పిఈటి కొక్కు సుజాతను ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ సుజాత గత 14 సంవత్సరాలుగా పాఠశాలలో విశిష్టమైన నిబద్ధతతో సేవలందిస్తూ విద్యార్థినీల వ్యక్తిగత క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ ను ప్రోత్సహిస్తూ విద్యార్థినిలల్లో ఆత్మవిశ్వాసాన్ని పొందించిందని కొనియాడారు. పాఠశాలకు చెందిన అజ్మీర మానస సుజాత శిక్షణలో రెస్లింగ్ పోటీలో తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకొచ్చిందన్నారు. ఉత్తమ శిక్షణ ఇచ్చినందుకుగాను సమగ్ర శిక్ష తెలంగాణ ప్రాజెక్టు డైరెక్టర్, పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ హైదరాబాదులో సుజాతను సత్కరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలపై సమ్మె సిద్ధం కావాలి



**భూపాలపల్లి, నవంబర్ 6 (జనం సాక్షి):**సింగరేణి కార్మికుల సమస్యలపై నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ పిలుపునిచ్చారు. భూపాలపల్లి ఏరియా కే టి కే 5 ఇంక్లైన్ గని ఆవరణలో ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా గని మేనేజర్ కు మెమోరాండం అందజేసి మాట్లాడుతూ.. సింగరేణిలో పేరుకుపోయిన కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మెడికల్ బోర్డు ఆరు నెలల నుంచి నిర్వహించకపోవడం వలన కార్మిక కుటుంబాల కార్మికులు కార్మిక కుటుంబాలు నష్టపోతున్నారు. సొంత ఇంటి పథకం అమలు చేయాలని, మారుపేర్ల మీద ఉన్న విజిలెన్స్ కేసులు పరిష్కరించాలి , అలవెన్స్ మీద విధిస్తున్న ఇన్కమ్ టాక్స్ కోలిండియాలో మాదిరిగా యాజమాన్యమే భరించాలి. 150 మస్టర్ల సర్కులర్ వెంటనే రద్దు చేయాలి.ఎంతో కాలం నుంచి పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను వెంటనే నిర్వహించాలని, ఈ విధంగా సింగరేణిలో చాలా సమస్యలు పేర్కొన్నాయని వీటిని అన్ని తక్షణమే పరిష్కరించి కార్మికులకు కార్మికుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు . ఈ సమస్యలపై యజమాన్యం అలసత్వం వాయిస్తే రానున్న రోజుల్లో నిరవధిక సమ్మె చేసి డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాడుదాం అని అన్నారు . ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ ఇంచార్జ్ రవికుమార్, నారాయణమూర్తి వర్క్ మే ఇన్స్పెక్టర్, రాజేందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు కుమారస్వామి, నల్ల సత్తి, రాజేందర్, కొండపల్లి శ్రీను, టి శ్రీనివాస్, భీమేష్, ప్రకాష్, స్వామి, తిరుపతి రెడ్డి, జొన్న రాజు, బెల్లం శ్రీనివాస్, సదయ్య, టి రమేష్, డి రఘు , ప్రవీణ్, వంశీకృష్ణ, వి రాజు, సిసిందర్, రామచంద్ర రామ్ , సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిపాల్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**పరకాల రూరల్, నవంబర్ 6 (జనం సాక్షి):**పరకాల మండలం పోచారం గ్రామంలో ఇటీవలే పిడుగుపాటుతో మృతిచెందిన కూస(గోనె) మహిపాల్ కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా మహిపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సంఘటన వివరాలు కుటుంబసభ్యులకు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. పిడుగు పాటుతో మృతిచెందిన మహిపాల్ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే తక్షణ సహాయాన్ని వెంటనే అందేలా చూడాలన్నారు.మృతుడి కుటుంబానికి అన్నివిధాల ఆదుకుంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. ధర్మారెడ్డివెంట మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో నేరెళ్ల రామకృష్ణ గౌడ్‌కి డాక్టరేట్ అభినందించిన మండల ప్రజలు



**టేకుమట్ల నవంబర్ 06 జనంసాక్షి**జయశంకర్ భూపాల పల్లి జిల్లా టేకుమట్ల మండలం బూర్నపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల రామకృష్ణ గౌడ్ సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ ను హైదరా బాదులోని ఆర్టీసీ క్రాస్ సిటీ కల్చర్ ఆడిటోరి యంలో అందు కున్నారు. రామకృష్ణ గౌడ్ గత రెండు దశాబ్దాల నుంచి వివిధ కుల సంఘాలను ఏకం చేస్తూ, వారి హక్కులను సాధించుకోవడంలో కృషి చేస్తూ, అన్ని సంఘాలను తెలంగాణ ఉద్యమంలో, ఎస్సీ వర్గీకరణలో, బీసీ రిజర్వేషన్ సాధన ఉద్యమంలో పాల్గొనె విధంగా మోటివేషన్ చేయడం, వివిధ కారణాలతో అనారోగ్యాల పాలై ఆసుపత్రులలో చేరిన నిరుపేదలకు మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్స్ , ఎల్ఓసిలు ఇప్పించడం, మృతుల కుటుంబాల పరామర్శ లకు, శుభా అశుభ కార్యక్రమాలకు నాయకులను పిలిపించి ఆ కుటుంబాలకు భరోసాను కల్పించడం, రైతులకు, కార్మికులకు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడంతోపాటు, ప్రభుత్వ పథకాల కు దరఖాస్తు చేసుకోవడంలో సహకరించడం, నిత్యం టేకుమట్ల మండలంలో ఏ సమస్య ఉన్న తాను ముందుండి పరిష్కార మార్గం కోసం కృషి చేయడం వంటి సామాజిక కార్యక్రమాలను వివిధ పత్రికల ద్వారా, సామాజిక మధ్యమాల ద్వారా గుర్తించిన ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి సేవ సొసైటీ ఇండియా వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ టేకుమట్ల మండలం నుంచి సామాజిక సేవలో రామకృష్ణ గౌడ్ కి గౌరవ డాక్టరేట్ పురస్కారానికి ఎంపిక చేసి, హైదరాబాదులో ముఖ్య అతిథులు డాక్టర్ గూడూరు చెన్నారెడ్డి, డాక్టర్ టీవీ రామకృష్ణ, ఎంఈఓ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రొడ్యూసర్ మల్ల రమేష్, శంషాబాద్ ఎంఈఓ డాక్టర్ ఇస్లావత్ కాసన నాయక్ లు స్ఫూర్తి సేవ సమితి ఆధ్వర్యంలో రామకృష్ణ గౌడ్ ని సన్మానించి గౌరవ డాక్టరేట్ ని అందించారు. ఒక మారుమూల ప్రాంతం నుంచి తన సేవలను గుర్తించి తనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినస్ఫూర్తి సేవా సమితి కి డాక్టర్ రామకృష్ణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి, నవంబర్ 6 (జనం సాక్షి) :**భూపాలపల్లి పట్టణంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం 20వ ఆవిర్భవ సదస్సు వేడుకలు బాతాల రాజన్న భవన్ లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు దాసరి జనార్దన్ జెండా ఆవిష్కరించగా రాష్ట్ర అధ్యక్షులు కామర గట్టయ్య మాట్లాడుతూ... సింగరేణి ఉద్యోగుల సంఘం సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం పోరాడుతుందని సింగరేణిలో అనేక సమస్యలు పేరకపోయాయని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ముందుంటామని. సింగరేణి యాజమాన్యం గనులను ప్రైవేటీకరణ చేస్తూ , భూ ఉపరితల గనులను పెంచుతూ కార్మికుల కుటుంబాల ఉపాధిని కోల్పోతున్నారని , సింగరేణి కార్మికుల ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని తెలంగాణ కోసం సింగరేణి కార్మికులు తమ ఉద్యోగాలను సైతం ఫణంగా పెట్టి తెలంగాణ సాధించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు రత్నం కిరణ్. మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ కర్నాటకు సమ్మయ్య. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకుడు రాదండి దేవేందర్. తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు అయితే బాపు. తెలంగాణ రైతు పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్. టీఎస్ యుఎస్ నాయకులు దారగొండ సూర్యశంకర. కాసర్ల ప్రసాద్ రెడ్డి. నామాల శ్రీనివాసు. వెంకన్న. మనోజ్. పెద్ద ఎత్తున కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కాసిపేట నవంబర్ 6 ( జనం సాక్షి )** సింగరేణి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కాసిపేట ఒకటవ గని మేనేజర్ సతీష్ కు మెమోరాండం అందించారు. వర్కర్స్ యూనియన్, (ఏఐటీయూసీ) పిలుపుమేరకు గురువారం మందమర్రి ఏరియాలోని కాసిపేట ఒకటో గని పై కార్మికులు పెద్ద సంఖ్యలో మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ముందుగా ఫిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీ నారాయణ అధ్యక్షతన గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ, స్ట్రక్చర్ మీటింగ్ లో పెట్టిన అంశాలను పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి, పాత పద్ధతిలో ఇన్వాలిడేషన్ చేయాలని, మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ లకు నియామక పత్రాలు త్వరగా అందించాలని తెలిపారు. కార్మికులకు సొంత ఇల్లు పథకం అమలు చేసి, మారు పేర్లతో ఉద్యోగం చేస్తున్న వారి సమస్యలను పరిష్కరించి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు, 150 మస్టర్లు చేయాలని సర్క్యులర్ ను యాజమాన్యం వెంటనే రద్దు చేయాలి అని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 8వ తేదీన జీఎం కార్యాలయం ముందు జరిగే ధర్నాల్లో, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి కోశాధికారి నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ రాజేందర్, పార్వతి సురేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రంజిత్, అశోక్, గణేష్, శంకర్, సంతోష్, మరియు కార్మికుల పాల్గొన్నారు



# ఘనంగా నల్లగుంట వెంకట్రాం నరసయ్య సన్మాన సభ

**నర్సంపేట నవంబర్ 6 ( జనం సాక్షి)** ఖానాపురం మండలంలోని రెడ్డి పెద్ది రంగారావు ఫంక్షన్ హాల్ సన్మాన సభ మున్నూరు కాపు బుధరావుపేట ఆధ్వర్యంలో నిర్వహించారు విశ్రాంత హెడ్ మాస్టర్ నల్లగుంట్ల వెంకట్రాం నరసయ్య ఘన నివాలలు అర్పించారుమున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మున్నూరు కాపు పటేల్ పరపతి సంఘం నర్సంపేట డివిజన్ సభ్యుడైన కి ఎం శీ ఎంనల్లగుంట్ల వెంకట్రాం నరస య్య . ఆయన చేసిన కార్యక్రమాలు వివరి చారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట మున్నూరు కాపు సంఘం నియోజక వర్గం కో ఆర్డినేటర్ పటేల్ పరపతి సంఘం అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో అనేక మంది సంఘ సభ్యులు పాల్గొని నివాళు లర్పించడం జరిగి ఒది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూ తిని తెలియ జేసి వెంకట్రాం నరసయ్య పవిత్ర ఆత్మకు శాంతి చెగురాలని ఆ భగవంతున్ని ప్రార్ధించడం జరిగింది ఈ కార్యక్రమంలో. జిల్లా అధ్యక్షులు దామెర స్వామి.శీలం రమేష్. చింత కింది శ్రీనివాస్ తదితర కుల పెద్దలు పాల్గొని ఘన నివాలులు అర్పించడం జరిగినది.

# శాంతిఖనిగని పై ధర్నా



**బెల్లంపల్లి, నవంబర్ 6, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖ నిగని వద్ద గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహి ంచారు. కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని ఏఐటీ యూసీ పిలుపు మేరకు ఏఐటీయూసీ అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి మంతెన రమేష్, ఫిట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హాకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి, పాత విధానంలోనే ఇన్వాలిడేషన్ నిర్వహిం చాలన్నారు. మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలన్నారు. సింగరేణి ఉద్యోగుల సొంత ఇల్లు పథకంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలవెన్స్‌లపై విధించే ఆదా యపన్నును కోల్ ఇండియా మాదిరిగా యాజ మాన్యమే భరించాలన్నారు. మారుపేర్లతో ఉద్యో గాలు చేస్తున్న వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించి, విజిలెన్స్ వారి ద్వారా విచారణ జరిపి పెండింగ్ లో ఉన్న వారికీ ఉద్యోగావకాశం కల్పించాలన్నారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి మళ్లీ ఉద్యోగావకాశం కల్పించాలన్నారు. డిసిప్లినరీ చర్యల కోసం 150 మస్టర్లు చేయాలనే సర్క్యులర్‌ను యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను తక్షణమే నిర్వహించాలి. ఓవర్మెన్ పాస్ అయిన సీనియర్ మైనింగ్ సర్దార్లకు డిప్లొమా హోల్డర్లకు ఓవర్మెన్ పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సహాయ కార్యదర్శి మంతెన రమేష్, బొంకురి రామచందర్, స్వామి దాస్, పొట్ల సాధువుల శ్రీనివాస్, రాజేష్, టీ. రవి, వెంకటయ్య, అశోక్, రామ కృష్ణ, సేఫ్టీ కమిటీ సభ్యులు, మైన్స్ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, టెంపుల్ కమిటీ సభ్యులు, క్యాంటీన్ కమిటీ సభ్యులు, రిలే సెక్రటరీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు బాల్యవివాహాల పై అవగాహన

## జెండర్ స్పెషలిస్ట్ హర్షిత




**చెన్నారావుపేట, నవంబర్ 6(జనం సాక్షి):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్ట్ హర్షిత పాల్గొని మాట్లాడారు. చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీనపడతారన్నారు.బాల్య వివాహాల వల్ల శారీరకంగా జరిగే అనర్థాల పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించి గ్రామాలలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 14567, 1930 గురించి వివరించారు. బాలల పరిరక్షణ విభాగం నుండి శ్వేత ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చిన్న వయసులో ఎవరికి వివాహం చేయకూడదని చేస్తే వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షిస్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తిలక్, సీసీ సుజాత, నూరున్నిసా బేగం, కట్టయ్య, మహిళలు, పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



## బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు

**బెల్లంపల్లి, నవంబర్ 6, (జనంసాక్షి)**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు సూచించారు. గురువారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సైబర్ జాగృతి దివస్ సందర్భంగా ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ఉచితం లేదా ఉత్తమ ఆఫర్ల వెనుక దాగి ఉన్న మోసాన్ని గుర్తించాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు ప్రతిరోజూ కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారని, పోలీసులు ప్రజల భద్రతకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వ్యక్తిగత అప్రమత్తత చాలా అవసరమని తెలిపారు. లాటరీ లేదా పెద్ద మొత్తంలో డబ్బు గెలుచుకున్నారని చెప్పే నకిలీ ఆఫర్లను నమ్మవద్దని, ఇలాంటి వాటి వెనుక వ్యక్తిగత సమాచారం లేదా డబ్బు కాజేసే ఉద్దేశమే ఉంటుందన్నారు. మేము సీబీఐ లేదా పోలీ సులము మాట్లాడుతున్నాం అని చెప్పే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల డీపీ పెట్టుకుని వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలను, అవి జరుగుతున్న విధానం, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. విద్యార్థి దశలో ఎలాంటి దురల వాట్లకు, నేరాలకు పాల్పడకుండా ఉద్యో గంలో స్థిరపడాలని సూచిం చారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, ఉపా ధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని సైబర్ నేరాల గురించి వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి తెలుసుకున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో

## కాంగ్రెస్ దే గెలుపు : నరేందర్



**మంగపేట నవంబర్ 06(జనంసాక్షి)**ఈ నెల 11 న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని యూత్ కాంగ్రెస్ మంగపేట మండలశాఖ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య ల సూచన మేరకు ములుగు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ అధ్యక్షతన ఇంటింటా ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. ఇంటింటా ప్రచారంలో ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని కాంగ్రెస్ వైపే అందరం కలిసి పనిచేస్తామంటూ ప్రజలు తెలపడంపై హర్షం వ్యక్తపరుస్తున్నట్లు నరేందర్ తెలిపాడు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలుపు ఖాయమని మురుకుట్ల నరేందర్ ధీమా వ్యక్తం చేశాడు. కార్యక్రమములో కన్నాయిగూడెం యూత్ మండల అధ్యక్షులు నాగేష్, మండల యూత్ గౌరవ అధ్యక్షులు భాను చందర్, సాయి, సందీప్, ముజ్జామిల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేకూర్చాలి

## సిపిఐ పట్టణ సమితి డిమాండ్



బెల్లంపల్లి, నవంబర్ 6, (జనంసాక్షి)
బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనులకు సిపిఐ బెల్లంపల్లి పట్టణ సమితి ఆహ్వానిస్తుంది కానీ ఈ రోడ్డు విస్తరణలో వ్యాపారులు, చిరు వ్యాపారుల జీవనోపాధి అయిన దుకాణాలు షెడ్లు కోల్పోయి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. గతంలో రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోయిన వారి పరిస్థితి దయనీయమైందని, ప్రస్తుతం ఉపాధి కోల్పోతున్న వారందరి సమాచారాన్ని సేకరించి పారదర్శకంగా ఎటువంటి అవినీతికి చోటు లేకుండా వారు ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వమే దుకాణాలు షెడ్యూలు నిర్మించి ఇవ్వాలన్నారు. బెల్లంపల్లి పట్టణంలో ప్రజలు షాపింగ్ కు వస్తే వారి వాహనాలు నిలపడానికి పార్కింగ్ స్థలం లేదని, దానివల్ల వాహనాలను రోడ్డుపైనే నిలపాల్సి వస్తుందన్నారు. పోలీసులు ఫోటోలు తీసి చలాన్లు విధిస్తున్నారన్నారు. ప్రజలు చాలా ఇబ్బంది పడుతూ జరిమానాలు చెల్లిస్తున్నారని, బజార్ ఏరియాలో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు బొల్లం సోనీ తదితరులు పాల్గొన్నారు

# శ్రీనివాస్‌కు జర్నలిస్టుల నివాళి

**పరకాల, నవంబర్ 6 (జనం సాక్షి):**పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్టు సుధమల్ల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా గురువారం రోజున పరకాల డివిజన్ జర్నలిస్టులు శ్రీనివాస్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రాంతీయ వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిరంతరం శ్రమించిన మిత్రుడు శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని, తమ వంతు సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వేణుగోపాల చారి, శ్రీనివాసరెడ్డి, సుమంత్, సత్యం, రవి, నాగేంద్ర, గిరి ,మనోహర్, తిరుపతి, పురుషోత్తం, రాజేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన



**లక్షెట్టిపేట నవంబర్ 6, జనం సాక్షి** లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై ఎస్సై గోపతి సురేష్ అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు లావాదేవీలు గాని ఇతర పర్సనల్ వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు. మనకు తెలియని వ్యక్తులు ఫోన్లో చేసి ఏదైనా ఓటిపి వచ్చింది చెప్పమన్న ఎట్టి పరిస్థితుల్లో చెప్పకూడదన్నారు. మనకు ఏదైనా బ్యాంకులో వైద్యులు ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్లి వాటిని సరిచూసుకోవాలని బ్యాంకు వాళ్లు ఎవరు కూడా ఫోన్లో మన అకౌంట్ సమాచారాలు అడగరని నిత్యం జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణరావు తోపాటు అధ్యాపకులు విద్యార్థులు పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్



**రాయపర్తి,నవంబర్ 06(జనంసాక్షి) :**రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ గురువారం డిఆర్ఓ విజయలక్ష్మి,జెడ్ఓ విద్యా రాణి,డిసిఓ అపర్ణ,స్పోర్ట్స్ ఆఫీసర్ రుక్మని,మల్టీ జోనల్ ఆఫీసర్ అలివేలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అబ్బురపరిచాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించే క్రీడా పోటీలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచలన్నారు.క్రీడలలో గెలుపు ఓటములు సహజమని,అమ్మాయిలు అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు.క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిని చేరుకోవాలని ,విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని దీనిని విద్యార్థులు సద్వినియోగపరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎమ్మార్వో శ్రీనివాస్,వివిధ పాఠశాల చెందిన ప్రిన్సిపాల్స్,తదితరులు పాల్గొన్నారు.

## బుగులోని జాతరకు వచ్చిన భక్తులకు విశేష సేవలు అందించిన సింగరేణి కార్మికులు



**భూపాలపల్లి, నవంబర్ 6 (జనం సాక్షి):** భూపాలపల్లి ఏరియా సిం గరేణి సంస్థకు చెందిన ఉద్యోగులు, స్కౌట్స్ గైడ్స్ సభ్యులు రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు లోని బుగులోని వేంకటేశ్వర స్వామి జాతరలో విశేష సేవలు అందిం చారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు సకాలంలో సహాయం అందిస్తూ తమ సేవా భావాన్ని చాటారు. స్కౌట్స్ గైడ్స్ సభ్యులు జాతర ప్రాంగణంలో శ్రామిక సేవలు అందిం చారు. ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీటి పంపిణీ, వైద్య సహాయం వంటి కార్యక్రమాలు నిర్వహి ంచారు. జాతరలో తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను గుర్తించి వారి కుటుంబ సభ్యులతో కలిపారు. స్కౌట్స్ సేవలను భక్తులకు అందించినందుకు ఉద్యోగులను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అభినంధించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటు సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకరావాలని ఉద్యోగులకు సూచించారు.

## గంగారం సబ్ స్టేషన్‌లో ఆటోమేషన్ ప్రారంభం



**కాటారం నవంబర్ 6 ( జనం సాక్షి):** మండలంలోని గంగారం విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆర్ టి ఎఫ్ ఎం ఎస్ ప్రక్రియను ట్రాన్స్కో ఎస్ఈ మల్సూర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ కో ఎస్ ఈ మాట్లాడుతూ సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఆటోమేషన్ ద్వారా విద్యుత్ సమస్యలను ద్వారాఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు నాణ్యమైన విద్యుత్తును అందించడానికి సిబ్బంది రక్షణకు ఉపయోగపడుతుందని ఎస్ఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ట్రాన్స్కో డిఈ పాపిరెడ్డి, డి ఈ ( ఎమ్మార్టీ %&%|Ó ) సదానందం, ఏడీఈలు ప్రశాంత్ రెడ్డి, నాగరాజు, సందీప్ పాటిల్, డివిజన్ లోని పలువురు ఏఈలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ఎల్‌బి కళాశాలలో వందేమాతరం గీతం ప్రాముఖ్యతను తెలుపుతూ భారీ ర్యాలీ

### ఎన్‌సిసి ఆధ్వర్యంలో నిర్వహణ




**నవంబర్ 6, జనం సాక్షి** స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్ సి సి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో లివందేమాతరం గీతంలిలి ప్రాధాన్యతను ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఉద్యమాన్ని ఉవ్వెతున ప్రజల్లో సంఘటితపరిచిన గీతము వ్రాయబడి 150 సంవత్సరాల సందర్భంగా కళాశాలలో వందేమాతర గీతం జాతీయోద్యమంలో వందేమాతరం నినాదం స్వాతంత్రం రావడానికి బ్రిటిష్ వాళ్ళను దేశం నుంచి వెళ్లగొట్టడానికి ఒక అను మిస్సైల్స్ లాగా భారతీయులను సంఘటితం చేసిన వందేమాతర గీతం ప్రాముఖ్యతను తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. కళాశాల పరిపాలన భవనం నుండి ములుగు రోడ్డు జంక్షన్ వరకు వందేమాతరం ప్రాధాన్యత ప్రజల్లో విస్తృతంగా రేపు శుక్రవారం రోజు దేశవ్యాప్తంగా వందేమాతరం ఆలాపన చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్ని వర్గాలు భారతీయ సమాజం మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ సదానందం, మోహన్ సీనియర్ అండ్ ఆఫీసర్, భాగ్యలక్ష్మి జూనియర్ అండ్ ఆఫీసర్, ఆసియా, సాహిత్య, శివ ప్రసాద్, హర్షిత్ నంద, లక్ష్మీ ప్రసాద్, సిరివెన్నెల, రవళి, రశ్మిత ,మనుష, హరిలోకేష్, కౌశిక్ సమీర్, శ్రీకాంత్, అనూష, వికాస్, శిరీష ,మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

# సైబర్ జాగరూకత దినోత్సవ కార్యక్రమం నిర్వహణ




**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 6(జనంసాక్షి):**లిసైబర్ జాగరూకత దినోత్సవంలి లో భాగంగా తెలంగాణా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, శిఖా గోయల్, కమీషనర్ ఆఫ్ పోలీస్, వరంగల్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్, వరంగల్ డీఎస్పీ గిరి కుమార్ కలకోట మరియు సైబర్ క్రైం సిబ్బంది ఆధ్వర్యంలో ఈ రోజు ప్రొద్దున హన్మకొండ లోని పలు ప్రదేశాల యందు మార్నింగ్ వాకర్స్ కి, మధాహ్నం సి కె ఎం కాలేజీ, ఎఫ్ ఎం ఎం సంస్థ, అసుంత భవన్, సుబేదారి యందు మరియు సాయంత్రం సీనియర్ సిటిజెన్స్ ఏకశిలా పార్క్, హన్మకొండలో పలు కార్యక్రమాలని నిర్వహించినారు. ఈ సంధర్భంగా సైబర్ క్రైం డి ఎస్ పి మార్ కలకోట మాట్లాడుతూ నఖిలీ పెట్టుబడులు ఐన స్టాక్స్, ట్రేడింగ్ పేరిట మోసాలు, డిజిటల్ అరెస్టు, లోన్ యాప్స్, సైబర్ కాల్స్, ఏపికే ఫైల్స్ (పీఎం కిసాన్ యోజన, ఎస్ బి ఐ యోనో మరియు ఆర్ టి ఎ చలాన్) సోషల్ మీడియా ప్రకటనల సంబంధించి క్రెడిట్, డెబిట్ కార్డు వివరాలతో డబ్బులు కట్ చేస్తున్న విధానాన్ని వివరించారు. ఫోటోలు మార్ఫింగ్ చేసి నేరాలకి పాల్పడుతున్న తీరుపై మరియు కొరియర్ సంస్థ నుండి ఫోన్ కాల్స్ మొదలగు అంశాలతో జరిగే మోసాల విధానం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేశారు. ఒకవేళ సైబర్ నేరం బారిన పడితే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ లి1930లి కి లేదా సైబర్ క్రైం వెబ్ సైట్ *%ww w.cybercrime.gov.in%* పోర్టల్ నందు రిపోర్టు చేసే విధానం గురించి తెలియజేసారు. ప్రజలను మరింత చైతన్యవంతులను చేయుటకై సైబర్ జాగరూకత దినోత్సవం ను విజయవంతంగా నిర్వహించడమైనది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్**

స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 06 ( జనం సాక్షి ) : బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్ అన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ,ఉపాధి,స్థానిక సంస్థ లలో 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాల ని కోరుతూ బీసీ జేఏసీ నాయకుల పిలుపుమేరకు గురువారం నియోజకవర్గంకేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద నియోజకవర్గస్థాయి బిసి జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా పట్టణకేంద్రంలో నిరసనర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం ముందు మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్, బీసీ జేఏసీ నాయకులు గట్టు రమేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్ ఇవ్వాలని అన్నా రు. రాబోయే కాలంలో బీసీ జేఏసీ ఇచ్చిన కార్యక్రమా లను పోరాటాలను 42 శాతం రిజర్వేషన్ సాధించేంత వరకు నియోజకవర్గ స్థాయిలో చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్, జిల్లా బీసీ నాయకులు పెసరు సారయ్య ముదిరాజ్, గట్టు శ్రీనివాస్ గౌడ్,కుంభం కుమార్ ముది రాజ్, కొలిపాక రవి, పులి శ్రీనివాస్ గౌడ్,గట్టు కోటిగౌడ్, గట్టు రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, పొన్న చిన్న శీను, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి




• బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్

**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 06 (జనంసాక్షి) :** బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్ అన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ,ఉపాధి,స్థానిక సంస్థ లలో 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాల ని కోరుతూ బీసీ జేఏసీ నాయకుల పిలుపుమేరకు గురువారం నియోజకవర్గంకేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద నియోజకవర్గస్థాయి బిసి జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా పట్టణకేంద్రంలో నిరసనర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం ముందు మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్, బీసీ జేఏసీ నాయకులు గట్టు రమేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్ ఇవ్వాలని అన్నా రు. రాబోయే కాలంలో బీసీ జేఏసీ ఇచ్చిన కార్యక్రమా లను పోరాటాలను 42 శాతం రిజర్వేషన్ సాధించేంత వరకు నియోజకవర్గ స్థాయి లో చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్, జిల్లా బీసీ నాయకులు పెసరు సారయ్య ముదిరాజ్, గట్టు శ్రీనివాస్ గౌడ్,కుంభం కుమార్ ముది రాజ్, కొలిపాక రవి, పులి శ్రీనివాస్ గౌడ్,గట్టు కోటిగౌడ్, గట్టు రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, పొన్న చిన్న శీను, బీసీ నాయకులు పాల్గొన్నారు.



# దాసరి రమణారెడ్డి వర్ధంతి వేడుకలు

**బెల్లంపల్లి, నవంబర్ 6, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం తాండూర్ మండల కేంద్రంలో గురువారం సింగరేణి సింహాస్వప్నం దాసరి రమణారెడ్డి 31వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ దాసరి రమణారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా తాండూర్ మండల సిపిఐ కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ రమణారెడ్డి విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు ఉద్యమాలపై ఆకర్షితులై అఖిలభారత విద్యార్థి సమాఖ్యలో చేరి అనేక ఉద్యమాలు చేపట్టి ఉద్యోగ రీత్యా 1981లో సింగరేణి కంపెనీలో పని చేశారని వివరించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లో అలుపెరగని నాయకునిగా కార్మికుల సమస్యలపై వారి హక్కుల సాధనకై కార్మికులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా కార్మిక బంధువుగా, మంచి కార్మిక నాయకునిగా పోరాడుతూ అనేక విజయాలు సాధించి కార్మికుల మదిలో నిలిచినాడన్నారు. సిపిఐ నాయకునిగా 1985లో గోలేటి సిపిఐ శాఖ కార్యదర్శిగా, 1991లో సిపిఐ రెబ్బెన మండల కార్యదర్శిగా, ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా నాయకునిగా ఎదిగి ఎందరెందరో తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటాలు చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్న తరుణంలో తన ఎదుగుదలను ఓర్వలేని తప్పుడు సమాచారంతో, మిడిమిడి జ్ఞానంతో అప్పటి సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) చెందిన గుర్తు తెలియని దుండగులు ద్వేష పూరిత దృష్టితో వారి మనుగడను కాపాడు కోవడం కోసం 1994 నవంబర్5 న అర్ధ



రాత్రి అతనిపై దాడి చేసి పొట్టన పెట్టుకున్నారన్నారు. ప్రతి కార్మికుని, సిపిఐ కార్యకర్తల గుండెల్లో మిగిలిపోయిన మహోన్నత వ్యక్తి, అమరజీవి కామ్రేడ్ దాసరి రమణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సాలి గామ సంతోష్, సిపిఐ తాండూర్ మండల ఆర్గనైజ్ సెక్రటరీ వాసాల నాగరాజు, సిపిఐ కిష్టంపేట శాఖ కార్యదర్శి కామెర దుర్గయ్య, నీలా యపల్లి శాఖ కార్యదర్శి ఎడ్ల గోపాల్, నాయకులు భోగి కృష్ణ, కొండ సాయికుమార్, కురిసింగ తిరుపతి, మీసాల సన్యాసి, కరవేన కళావతి, కంబాల చందు, ఇందారపు పోశం, రాచర్ల అజయ్, పుప్పాల అశోక్, ఊరడి లక్ష్మణ్, కోయ సురేష్, తోడేటి వెంకటి, ఉరడి రవి, గుమ్మల లక్ష్మణ్, నశీర్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 11వ జోనల్ క్రీడా పోటీలు

లక్షెట్టిపేట నవంబర్ 6, 2025 (జనంసాక్షి): ఆటల్లో గెలుపోటములు సహజ మని, గెలిచిన వారు విజయాన్ని ఆస్వాదించాలని, ఓడిన వారు కృంగి పోకుం డా తిరిగి రెండవ అవకాశం కోసం ప్రయత్నించాలని.. ఓడిన వారందరికీ రెండో అవకాశం తప్పకుండా ఉంటుందని.. మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ జి చంద్రయ్య అన్నారు. కాళేశ్వరం జోన్, 11వ జోనల్ లెవెల్ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జి. చంద్రయ్య ఎడిషనల్ కలెక్టర్ మంచిర్యాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం క్రీడల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, బాలికలందరూ తమకు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సాధించాలని పిలుపునిచ్చారు.. డీఎం హెచ్ఓ ఎస్. అనిత మాట్లాడుతూ, తాను గవర్నమెంట్ పాఠశాలలోనే చదివి ఈ స్థాయికి వచ్చానని, అలాగే బాలికలు అందరూ, క్రీడా పోటీల్లోనే కాకుండా, విద్యా విషయకంగా కూడా ఉన్నత స్థానాల్లో కొనసాగాలని ఆకాంక్షించారు.

మార్కెటింగ్ డిప్యూటీ చైర్మన్ ఎండి ఆరిఫ్ మాట్లాడుతూ, జోనల్ స్థాయి క్రీడా పోటీలకు లక్షెట్టిపేట గురుకుల పాఠశాల వేదికగా కావడం చాలా సంతోషమని, బాలికలందరూ చక్కని క్రీడా స్ఫూర్తితో ఆటల్లో పాల్గొని, తమ ప్రతిభ కనబరచాలని ఉద్ఘాటించారు. కళాశాల ప్రిన్సిపల్ కె రమా కల్యాణి



కళాశాల రిపోర్టును చదివి వినిపించారు తమ విద్యార్థులు ఆటల్లోనూ విద్యలోనూ రాణిస్తున్నారని క్రీడా పోటీలను విజయవంతం చేయడంలో తమ పాఠశాల స్టాఫ్ తమకు ఎంతో సహకరిస్తున్నారని, సొసైటీ ఉన్నతాధికారులు తోటి పాఠశాలల ప్రధానాచార్యులు కూడా తమకు తోడ్పాటు అందిస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. దీపారాధనతో, జెండాల ఆవిష్కరణతో, ఒలింపిక్ క్రీడాజ్యోతి ప్రజ్వలన్నతో, క్రీడాకారులచే చేయించిన ప్రమాణంతో ప్రారంభమైన క్రీడా పోటీలు.. . రెండు రోజుల పాటుగా కొనసాగనున్నాయి.

# అనారోగ్యంతో ఫోటోగ్రాఫర్ మృతి



**పరకాల, నవంబర్ 6 (జనంసాక్షి):** పరకాల మున్సిపల్ పరిధిలోని 21 వార్డుకు చెందిన పాత్రికేయుడు, ఫోటోగ్రాఫర్ గా సుదీర్ఘకాలం పనిచేసిన సూదమల్ల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజున మృతి చెందారు. గురువారం రోజున వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్ల జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటోగ్రాఫర్లు సంఘం తరఫున శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు 60 వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీధర్ జిల్లా ఆర్గనైజర్ కోడేపాక భాస్కర్, కృష్ణ, చందర్, బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ శ్రీనివాస్, సంపత్, దేవు శ్రీను, సూదమల్ల తిరుపతి, బొచ్చు వెంకటేష్, జితేందర్, శ్రీనివాస్ మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత

## ఐసీడీఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి



**రేగొండ నవంబర్ 06 (జనంసాక్షి):** బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని ఐసీడీఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు.గురువారం జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆదేశాల మేరకు కేజీబీవి రేగొండ,రంగయ్యపల్లి పాఠశాలలో డిహెచ్ డబ్ల్యు,డిసిపియూ, సిహెచ్ఎల్,సఖి సమన్వయంతో ఏర్పాటు చేసిన బాల్యవివాహాల నిర్మూలన కార్యక్రమానికి ఆమె హాజరై బాల్య వివాహాలు,బాల కార్మికులు,బేటి బచావో- బేటి పడావో,ఆడపిల్లల చదువు, రక్షణ,బాలల హక్కులు, సోషల్ మీడియా ప్రతికూలత,మహిళ సమస్యలపై మాట్లాడారు. బాల్య వివాహాలకు పాల్పడిన,ప్రోత్సహించిన చట్టపరమైన శిక్షలు అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఎవరైనా వాటికి పాల్పడితే సంబంధిత శాఖకు గాని, అంగన్వాడీ కార్యకర్తలకు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో కేజీవీబీ ఎస్ఓ మనోరమ, జెడ్పీ ఎస్ఎస్ హెచ్ఎం రవీందర్,డిహెచ్ఈడబ్ల్యు మమత,డిసిపియు సోషల్ కుమార్,చైల్డ్ హెల్ప్ లైన్ కళావతి, సఖి మాధవి,బాల బాలికలు పాల్గొన్నారు.

# మహిళపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా లోని సి టైప్ క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న మహిళపై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగిందని శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మంథని నివాసి అయిన కుడుదుల వెంకటేష్ గతములో శ్రీరాంపూర్ ఏరియా లో వైఫై రీపేర్లు చేసేవాడని,మద్యానికి,జల్సాలకు అలవాటు పడి వైఫై రీపేర్లు అని చెప్పి మహిళ ఇంట్లోకి వెళ్లి ఆమె ఒక్కరే ఉండటం గమనించి డబ్బుల కోసం వైరుతో దాడి చేయగా మహిళ అరవడంతో అతను అక్కడి నుండి పారిపోవడం జరిగిందని తెలిపారు.దాడి చేసిన వెంకటేష్ ని అరెస్ట్ చెసి కోర్టు లో హాజరుపర్చి రిమాండ్ కి తరలించడం జరిగిందని తెలిపారు.



## ఇన్చార్జి ఏపీవో గా బాధ్యతలు చేపట్టిన చుంచు పోశెట్టి



**సారంగాపూర్, నవంబర్ 6 (జనంసాక్షి):** సారంగాపూర్ మండల ఇంచార్జ్ ఎపీవో గా సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ చుంచు పోశెట్టి గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇంతకుముందు ఏపీవోగా లక్ష్మారెడ్డి భైంసా మండలానికి బదిలీపై వెళ్లడంతో అతని స్థానంలో డిఆర్‌డిఓ ఆదేశాల మేరకు పోశెట్టి కి బాధ్యతలు ఇవ్వడం జరిగింది.తోటి అధికారులు అతనికి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి కాంతారావు, సూపరిడెంట్ శ్యాంసుందర్, కంప్యూటర్ ఆపరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**– జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష**

**పరకాల, నవంబర్ 6 (జనంసాక్షి):** బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకై రాజ్యాంగ సవరణ జరగాల్సిందేనని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రోజున బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఆముదాల పల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మౌన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ జనాభాలో 10 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకొని అన్ని రంగాలను శాసిస్తూ బీసీలను అణగదొక్కుతున్నారని విమర్శించారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు అగ్రవర్ణ పార్టీల జెండాలు మోస్తూ కార్యకర్తలుగా, ఓట్లు వేసే యంత్రాలుగా మిగిలిపోతున్నారని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, లేకుంటే బీసీ ఉద్యమాన్ని పల్లె పల్లెకు విస్తరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లనున్నట్లు మల్లేశం గౌడ్ వెల్లడించారు. డిసెంబర్ మొదటి వారంలో బీసీల చలో ఢిల్లీ పార్లమెంటు ముట్టడి చేపడుదామని, జనవరి 4వ వారంలో లక్ష మందితో వేల వృత్తులు కోట్ల గొంతులు అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, అమ్మ ఒడి శ్రీనివాస్, ఏకు సుధాకర్, మచ్చ పోషాలు, దండ్రె శంకర్, రవీందర్, రాజు, పరమేష్, బొచ్చు బాబు, మునిగంటి రమేష్, గుడికందుల సాంబయ్య, దూలం వేణుగోపాల్ గౌడ్ పాల్గొన్నారు.



## ఈ నెల 7న వందేమాతర గేయం

### సామూహిక గీతాలాపన

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 6, (జనంసాక్షి):** వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో కలెక్టర్ కార్యాలయ భవన సము దాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలి పారు. బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయ రచన చేసి 150 సంవత్స రాలు పూర్తయిందని, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/ స్థానిక సంస్థల/ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమ సంబంధిత ఫోటోలు, వివరాలతో అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు .

## కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీలకు అవగాహన సదస్సు

**నూగూర్ వెంకటాపురం నవంబర్ 6(జనంసాక్షి):–** వెంకటాపురం మండల కేంద్రంలోని ఆలుబాక,ఏదిర గ్రామంలో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.గిరిజన గ్రామా ల్లో 150 గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ఆరోగ్య పట్ల అవగాహన కల్పించి, ప్రోటీన్ పౌడర్,పండ్లు ,పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటాపురం ప్రభుత్వ వైద్య అధికారి మొబైల్ డాక్టర్ భాస్కర్,(ఎం సి హెచ్) కాఫెడ్ స్వచ్ఛంద ఈ డైరెక్టర్ లూర్దు రాజు హాజరై మాట్లాడుతూ ప్రోటీన్లు మన శరీరానికి అవసరమైన పోషకాలు అవి శరీరం కణజాలం యొక్క భాగంలో ఒకటి మరియు ఇంధన వనరులుగా కూడా బాగా పని చేస్తాయిఅన్నారు ప్రోటీన్ లో, కార్బన్ హైడ్రేట్లు, శక్తి సాంద్రతను కలిగి ఉంటాయని అన్నారు. ప్రోటీన్లు , పండ్లు, తీసుకోవటం వలన చాలా ఆరోగ్యంగా ఉంటారనితెలిపారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆరోగ్యమైన శిశువు కొరకు అన్ని కలిసిన పౌష్టిక ఆహారము,ఎక్కువ పాలు, పండ్లు, ఆకుకూరలు పప్పు, మాంసము, చాపలు ఎక్కువ తీసుకోవాలనిఅన్నారు. మీరు ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యంగా ఉంటేనే కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్యం ఉంటదని అన్నారు. బాలింతలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, త్వరగా కోలుకోవడానికి సరైన విశ్రాంతి తీసుకోవాలని, పోషకాహారం తినాలి అన్నారు.పరిశుభ్రత, పాటించాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించటంవలన బిడ్డకు పాలు పట్టేటప్పుడు సరైన జాగ్రత్తను తీసుకోవాలని తెలిపారు.కుటుంబ సభ్యుల సహాయం కూడా తీసుకోవాలని అలాగే వైద్యుని సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి. వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది, హనుమంత్,వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొందికామేష్ , మండలాల యానిమేటర్స్ ప్రశాంత్, నరేష్,భాస్కర్, అకౌంటెంట్ సుజల, స్వరూప, రమాదేవి, ఉష, ఇందిరా, పద్మ, ఏఎన్ఎం ధనలక్ష్మి,కిష్టవేణి, లక్ష్మీ,వెంకటరమణ,ఆశా వర్కర్లు బాలింతలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లపై పోరాటాన్ని పల్లె పల్లెకు విస్తరిస్తాం

- బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష
- బీసీ జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్




**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 06, (జనంసాక్షి):** జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం హన్మకొండలో అంబేద్కర్ జంక్షన్ దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద విగ్రహం వద్ద బీసీ జేఏసీ నాయకులు మౌన దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. జనాభాలో 10 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకొని, అన్ని రంగాలను శాశిస్తూ, బీసీలను అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. డిసెంబర్ మొదటి వారంలో బీసీల చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేపడతామని, జనవరి 4వ వారంలో లక్ష మందితో వేల వృత్తులు..కోట్ల గొంతులు అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ మహిళా నాయకురాలు తమ్మేలా శోభరాణి, మాదం పద్మజదేవి, తెల్ల సుగుణ, హైమావతి, కిషోర్ బీసీ జేఏసీ జిల్లా నాయకులు బచ్చు ఆనందం, దాడి రమేష్ యాదవ్, గొట్టే మహేందర్, డా. ఒడితల రాము, తంగళ్ల పెల్లి రమేష్, పంజల మధు గౌడ్, జ్ఞానేశ్వర్, రజనీకాంత్, పొన్నం సంపత్, చాగంటి రమేష్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని పట్టుకున్న కొయ్యూరు పోలీసులు

- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
- కాటారం డిఎస్పి సూర్యనారాయణ

**మల్హర్,నవంబర్ 06 (జనంసాక్షి):** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గురువారం కాటారం డిఎస్పి సూర్యనారాయణ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ శివారులో 1.290 కేజీ గంజాయితో పట్టుబడిన నలుగురు నిందితుల వివరాలను కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జున రావు వివరాలు వెల్లడించారు. మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ శివారులో కొయ్యూరు పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా మారుతి షిఫ్ట్ డిజైర్ టిజి 25 – 7573 అనే కారు లో నిషేధిత గంజాయి రవాణా, అమ్మకం, కొనుగోలు చేస్తున్న నలుగురు యువకులను పట్టుకుని పంచుల సమక్షంలో పట్టుకుని విచారించారు. అరెస్టు అయిన నలుగురు యువకులు గంజాయి త్రాగుడుకు అలవాటు పడి మూడు నెలల క్రితం ఒడిషా లోని మారుమూల ప్రాంతానికి తన కారులో వెళ్లి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద ఉన్న తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి కెజీ 3500/–00 తీసుకవచ్చి అందులో కొంత నిందితులు సేవించి మిగిలిన దాన్ని చిన్న ప్యాకెట్లుగా చేసి 100 గ్రాములకు రూ 500 ల చొప్పున గంజాయి త్రాగే అలవాటు ఉన్న చుట్టూ పక్కల గ్రామల లోని వ్యక్తులకు విక్రయించి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నట్టు తెలిపారు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శ

**మహదేవపూర్ నవంబర్ 6(జనంసాక్షి):** టీవీ9 రిపోర్టర్ వెంకటేష్ .మాతృమూర్తి అయిన జియ్యరి మదునమ్మ దశదినకర్మ కార్యక్రమం మహదేవపూర్ మండల కేంద్రంలో పోతవాడలో జరగగా మృతురాలి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. దశదినకర్మ కార్యక్రమానికి మహదేవపూర్ అధ్యక్షులు సీనియర్ రిపోర్టర్ నజీరుద్దీన్. జనంసాక్షి రిపోర్టర్ బతరాజిరెడ్డి. ఆర్ బి న్యూస్ రిపోర్టర్ భాస్కర్. శ్రీనివాస్ రిపోర్టర్ నాయకులు శీలంగట్టయ్య పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## లబ్ధిదారులకు సన్నబియ్యం సంచుల పంపిణీ

**చెన్నారావుపేట, నవంబర్ 6 (జనంసాక్షి):** లబ్ధిదారులకు సన్న బియ్యం సంచులను మగ్దుంపురం గ్రామ తాజా మాజీ ఎంపిటిసి చీకటి స్వరూప ఓదయ్య గౌడ్ పంపిణీ చేశారు. గురువారం మండలంలోని మగ్దుంపురం గ్రామంలో రేషన్ షాపు ఆవరణలో రేషన్ లబ్ధిదారులకు ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం సంచుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అంతేకాక లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు సన్న బియ్యంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాయపురి మల్లికాంబ, కోల సావిత్రి, చందావత్ బద్య నాయక్, హనుమకొండ మహేష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వరంగంటి కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఇస్లావత్ నారాణ్, సానపల్లి నవీన్, మాజీ ఎంపిటిసి అర్షణ పల్లి వెంకటేశ్వరరావు, గన్నోజు రవీంద్ర చారి, పల్లకొండ రమేష్, చల్ల మల్లారెడ్డి, కోల రవికుమార్, అల్లి అశోక్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, బాదం ప్రభాకర్, వాసూరి మల్లేశం, గాదె శ్రీధర్, కోల కుమారస్వామి, ఆకులపల్లి రేవంత్ రెడ్డి, ఇస్లావత్ రాములు, సాంబయ్య, కున్ సోతు సాంబయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తి చేయాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 6 (జనంసాక్షి) :** పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు సంబంధించిన అన్ని అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి దామెరలో ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతుల ప్రక్రియ, నిర్వహణ, తదితర అంశాలపై డిఆర్డిఓ, సహకార, పశుసంవర్ధక శాఖల అధికారులతో పాటు మహిళా డెయిరీ నిర్వాహకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతులు, రిజిస్ట్రేషన్, పశు సంపద, ప్రాథమిక సభ్యత్వాల నమోదు, డెయిరీ నిర్వహణ, తదితర అంశాలను ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులు, డెయిరీ నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ కి పూర్తిస్థాయి బైలాస్ ను అధికారులు రూపొందించాలన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడు తూ రెండు రోజుల్లో ప్రస్తుతం సభ్యత్వం ఉన్న 21 మంది ఆధార్ కార్డులు అందజేయాల ని, ఫీజుబిలిటీ రిపోర్ట్ త్వరగా అందజేస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తవు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా సహకా ర అధికా రి సంజీవరెడ్డి, ఇతర అధికారులతో పాటు మహిళా డెయిరీ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన



**భీమదేవరపల్లి నవంబర్ 06 (జనంసాక్షి) :** సైబర్ నేరాలపై ప్రజల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ తోపాటు ముల్కనూర్ ఎస్సై రాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొత్తకొండ ఎన్ఎస్ఎస్ క్యాంప్ లో భాగంగా ముల్కనూర్ మోడల్ స్కూల్ ప్రాంగణంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ మోసాల రకాలు, వాటి నివారణ చర్యలపై సీఐ వివరించారు. ఆన్లైన్ బెట్టింగ్ డిజిటల్ అరెస్ట్, నకిలీ కాల్స్,నకిలీ ఉద్యోగ ప్రకటనల ద్వారా జరుగుతున్న మోసాలకు గురి కాకుండా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని అనుమానాస్పద లింకులు,యాప్‌లు, ఫోన్ కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

**ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం**

**జనగామ,నవంబర్ 06(జనంసాక్షి):-** దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ గౌడ్ అన్నారు. ఈ సంఘం దేశంలోనే మొటమొదటి జర్నలిస్టు సంఘం అని వారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతక్రింది కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు చింతల మధుకృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు వేముల నర్సింగమ్,నాయకులు దామెర రాజు,ఈగం సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## బీభత్సంమైన సుడిగాలికి దశ్వమైన పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

రాహుల్‌శర్మ



**మహదేవపూర్ నవంబర్ 6 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లేంకలగడ్డ అటవీలో మంగళవారం భారీసుడిగాలితో ప్రకృతి ప్రళయం సృష్టించడంతో గోదావరినది పరివాహక ప్రాంతంలోని లెంకలగడ్డ శివారులోని సూమారు. 50.నుండి 60.ఎకరాల పత్తి మిర్చి పంట నష్టం కావడంతోపాటు అటవీలోని చెట్లు నేలకొరకగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లేంక్కలగడ్డ శివారులో దశ్వమైన పత్తి. మిర్చి. పంటను గురువారం రోజున పరిశీలించారు. అనంతరం. జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ. వ్యవసాయ ఉద్యానవని శాఖ అధికారులు ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం అటవీ శాఖ అధికారులతో కలిసి నెలకొరిగిన వృక్షాలను పరిశీలించి అటవీ ప్రాంతంలో దస్తమైన చెట్లను లెక్కించి నివేదిక అందించాలని చెట్లు నేలకొరిగిన చోట నూతన ప్లాంటేషన్ చేపట్టి అడవుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి. ఉద్యానవన శాఖ అధికారి సునీల్. వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తాసిల్దార్ అనిల్.ఎంపీడీవో సాయి పవన్. తదితర శాఖ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## సైబర్ నేరలపై విద్యార్థులు అవగాహన

ఎస్సై ప్రమోద్ కుమార్



**పెద్దవంగర నవంబర్ 06(జనంసాక్షి):** సైబర్ నేరలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఎస్సై ప్రమోద్ కుమార్ అన్నారు .పెద్దవంగరలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటుచేసిన సైబర్ మోసాల పై అవగాహన సదస్సులు ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ దుర్వినియోగం సైబర్ నేరాలు ఎట్లా జరుగుతాయో విద్యార్థులకు వివరించడం జరిగింది. అమ్మాయిలు ఇంటర్నెట్ కు దూరంగా ఉండాలని సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. విద్యార్థులు యువతీ యువకులు మత ప్రార్ధనకు దూరంగా ఉండాలని, బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. బెట్టింగ్ లోకి పోయి వారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రాజలింగం, ఉపాధ్యాయులు శ్రీధర్ యాకన్న , హైమ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన

**అలేఖ్య శ్రీకాంత్**

**ఆత్మకూర్, నవంబర్ 6 (జనంసాక్షి):** శ్రీ కంఠమేశ్వర రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి గుర్రం శ్రీకాంత్ అలేఖ్య 20000/- రూపాయలు విరాళంగా అందించినారు. వారికి ఆత్మకూరు గౌడ సంఘం తరపున ధన్యవాదములు తెలియజేశారు.



## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 06 (జనంసాక్షి) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని రైతాంగని ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం మండలకమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయంలో డిటి ఏ సంధ్యారాణి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మండల రమేష్ మాట్లాడుతూ ముంథా తుఫాను దాటికి రైతులు తీవ్రంగా నష్టపోయారని, వంట చేనులు పూర్తిగా దెబ్బ తిని నీళ్లలో మునిగిపోయిన పరిస్థితిఉందని అన్నారు. రైతాంగానికి అన్నిపంటలకు ఎకరాకు 50వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలలో అధికారులతో సమగ్రంగా సర్వే చేయించి త్వరగా పంట నష్టపరిహారం అందించి రైతులను ఆదు కోవాలని కోరారు.ఈకార్యక్రమంలో నాయకులు కత్తుల రాజు, చిలుముల భాస్కర్, మాలోత్ రవి, వంగపండ్ల సోమయ్య, దైద కుమార్, లింగనబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి సింగారంలో పశువైద్య శిభిరం



**శాయంపేట ,నవంబర్ 6 (జనంసాక్షి):** మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో పోచమ్మ తల్లీ దేవాలయ ఆవరణలో గ్రామంలోని పశువులకు స్థానిక పశువైద్యాధికారి సునిల్ మరియు ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని 125 తెల్లజాతి పశువులకు మరియు నల్లజాతి 115 జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయటం జరిగింది. అనంతరం ప్రజ్వాల్ సంస్థ ప్రతినిధి షేక్. గౌస్ మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు టీకాలు వేసుకొని మూగజీవాలను రక్షించుకోవాలని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగర్త పడాలని వివరించడం జరిగింది. రాజస్థాన్. గుజరాత్, పశ్చిమ బెంగాల్ లో కేరళ ,తమిళనాడు లలో పశు సంపద పూర్తిగ లేకుండా నష్టపోవడం జరిగిందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్ బాబు, రవి ,సదానందం , గ్రామ రైతులు పెద్దిరెడ్డి, తిరుపతిరెడ్డి ,దాసరి రాజిరెడ్డి ,దాసరి లక్ష్మరెడ్డి, చిలుకల కొమురయ్య, పైడీ పెద్దిరెడ్డి, హేమంత్ రెడ్డి, తాళ్ల తిరుపతి, నవయుగ సొసైటీ డైరెక్టర్ కర్ర ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఓ సుగంధినిని సన్మానించిన పిఆర్ టియు టిఎస్ నాయకులు

**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 06 (జనంసాక్షి) :** గ్రూప్ 1 నియామకాలలో భాగంగా స్టేషన్ ఘన్పూర్ డివిజన్ ఏటిఓగా బాధ్యతలు చేపట్టిన ముస్త్యాల సుగంధినిని గురువారం పిఆర్‌టియుటి ఎస్ స్టేషన్ ఘన్పూర్ మండల శాఖ పక్షాన శుభాకాంక్షలు తెలియ జేస్తూ పి ఆర్ టియు మండల శాఖ అధ్యక్షుడు గిరెడ్డి ప్రమోద్ రెడ్డి చేతుల మీదుగా ఆత్మీయ సన్మానం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొమురయ్య, స్టేషన్ ఘన్పూర్ కాంప్లెక్స్ హెచ్ఎం సంపత్ కుమార్, ఏ టి ఓ సిబ్బంది శోభన్, మానస, మండల ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, రాష్ట్ర బాధ్యు లు ఎ భాస్కర్ రెడ్డి, ఎంఆర్పీ సిఓ గిరి పాల్గొన్నారు.



## పత్తి రైతులకు గుదిబండగా సీసీఐ నిబంధనలు

### – ఏఎంసీ చైర్మన్ రాజి రెడ్డి

**పరకాల, నవంబర్ 6 (జనంసాక్షి):** భారతీయ పత్తి సంస్థ (సీసీఐ) పెట్టిన నిబంధనలు రైతులకు గుదిబండగా మారాయని తెలంగాణ రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ల ఫోరం డైరెక్టర్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. వెంటనే సీసీఐ సంస్థ నిబంధనల్లో మార్పులు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో కురిసిన అకాల వర్షం, తుఫాన్ ప్రభావం వల్ల తేమశాతం అధికంగా వస్తుందనీ, ఇప్పటికే నష్టపోయిన రైతులకు అండగా తేమ శాతాన్ని 18 నుండి 20% వరకు పెంచాలన్నారు. ఎకరానికి 7 క్వింటాళ్ల పరిమితిని పెంచి గతంలో మాదిరిగానే 12 క్వింటాల్ చేయాలని, కొత్తగా వచ్చిన స్లాట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీసీఐ నిబంధనలు ఎల్ వన్, ఎల్‌టు, ఎల్ త్రీ విధానాల ద్వారా రైతులు అయోమయానికి గురవుతు న్నారని, రవాణా ఖర్చులు పెరిగి రైతులపై ఆర్థిక భారం పడుతున్నందున తక్షణమే ఈ విధానాన్ని నిలిపివేయాలని కోరారు.

## ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

- జిల్లా అధ్యక్ష కార్యదర్శి నీల నరేష్, కృష్ణమూర్తి




**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 06 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్న లిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని టీడబ్ల్యూజే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతక్రింది కృష్ణమూర్తి అన్నారు. ఐఎఫ్ డ బ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈ సంఘం దేశంలోనే మొట్టమొదటి జర్నలిస్టు సంఘం అని అన్నారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతక్రింది కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు చింతల మధుకృష్ణ, జిల్లా కార్యవర్గసభ్యులు నర్సింగమ్, నాయ కులు దామెర రాజు,ఈగం సోమేశ్ తదితరులు పాల్గొ న్నారు.

## అంబేద్కర్ నేషనల్ సేవ అవార్డు అందుకున్న శనిగరపు రాజేందర్

- స్ఫూర్తి సేవ సొసైటీ ఇండియా వారిచే హైదరాబాదులో ఘన సన్మానం

**గణపురం ,నవంబర్0 6 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగపు రాజేందర్ కు బుధవారం హైదరాబాదులో ఆర్టీసీ క్రాస్ సిటీ కల్చర్ ఆడిటోరియం లో స్ఫూర్తి సేవ సొసైటీ ఇండియా వ్యవస్థాపకులు చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో రాజేందర్ చేసిన సేవలను గుర్తించి ఘనంగా సన్మానం చేసి అవార్డును ప్రధాన చేయడం జరిగింది. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షు లు గా శనిగరపు రాజేందర్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి అంబేద్కర్ నేషనల్ సేవా అవార్డు ముఖ్య అతిథులు డాక్టర్ గూడూరు చె న్నారెడ్డి , డాక్టర్ టీవీ రామకృష్ణ, ఎంఈఓ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రొడ్యూసర్ మల్ల రమేష్ , శంషాబాద్ ఎంఈఓ డాక్టర్ ఇస్లావత్ కాసన నాయక్ చేతుల మీద స్ఫూర్తి సేవ సమితి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. మమ్మల్ని గుర్తించి అవార్డు అందించిన స్ఫూర్తి సేవా సమితి వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన శనిగరపు రాజేందర్ .




## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఏటూర్ నాగారం డిగ్రీ గురుకులం విద్యార్థులు ఎంపిక

**ఏటూరునాగారం, నవంబర్ 06 (జనంసాక్షి):** రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఏటూరునాగారం డిగ్రీ బాలికల గురుకులం కళాశాల విద్యార్థినిలు మేఘన, కీర్తనలు టీచర్ వెల్ఫేర్ సొసైటీ (ఆర్టీడబ్ల్యూఎస్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో నేటి నుండి జరగబోయే 58వ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ ఖో ఖో పోటీలు జవహర్ లాల్ స్టేడియంలో నిర్వహించగా తమ కళాశాల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచి క్రీడలలో రాణించి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగిందిని, కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల, పిడి డి అరుణ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి నుండి జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కళాశాల విద్యార్థినిలు మేఘన, కీర్తనలు పాల్గొనడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో మంచి క్రీడా నైపుణ్య ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయురాలు సిబ్బంది అభినందించారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి కళాశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నా రు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా క్రీడా నైపుణ్య ప్రదర్శించి రాణించాలని, క్రికెట్ లో ప్రపంచ కప్ సాధించి మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారని అన్నారు. ఆ స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో మంచి క్రీడా నైపుణ్యం ప్రదర్శించి రాణించాలన్నారు.



జాతీయస్థాయిలో క్రీడారంగంలో రాణించిన విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో మంచి ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది అన్నారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు ప్రతి రోజు కాలేజ్ కి వచ్చి బాగా చదవి కేరిర్ లో సెటిల్ అవ్వాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బేషా షేక్
- ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగాలి
- స్టేషన్ ఘనపూర్ మండలంలోకలెక్టర్ పర్యటన



**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 06 (జనంసాక్షి) :** విద్యార్థులు ప్రతిరోజు కాలేజ్ కి రావాలని,బాగా చదవి కేరిర్ లో సెటిల్ అవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బేషా షేక్ అన్నారు. గురువారం స్టేషన్ ఘనపూర్ మండలం లో కలెక్టర్ పర్యటించారు.ముందుగా స్టేషన్ ఘనపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ని సందర్శించి, కాలేజ్ పరిస రాలను పరిశీలించి,కావలిసిన అదనపు వసతుల పైన కాలేజ్ ప్రిన్సిపాల్,లెక్చరర్ లతో చర్చించారు. విద్యార్థు ల హాజరు శాతం పెరగాలని, దీనిపై న లెక్చరర్ లు దృష్టి పెట్టాలని కలెక్టర్ అన్నారు.అనంతరం శివునిపల్లి లోని ఐకేపీ ధాన్యం కేంద్రానికి వెళ్లి,ఇప్పటివరకు కొను గోలు అయిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.రిజిస్టర్ లన్ని పక్కాగా నిర్వహించాలని,తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొను గోలు చేసి,ఆన్లైన్ లో ట్యాబ్ నమోదు ప్రక్రియను పూర్తి చేసి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాల్లన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు తగ్గినందున రైతులు వారి ధాన్యాన్ని ఆరబెట్టుకుని సిద్ధంగా ఉన్నట్లయితే కాంటాలు వేసి త్వరగా మిల్లులకు పంపాలన్నారు. కేంద్రాల నిర్వాహకులు కేంద్రాలలో ఎలాంటి సమస్య లు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, జిల్లావ్యవసాయశాఖ అధికారి అంబికా సోని,తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ శ్రీకాంత్, సతీష్ ఇతర మండల, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### సీఐ జానకిరాంరెడ్డి



**పాలకుర్తి, నవంబర్ 06(జనంసాక్షి):** విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని. పాలకుర్తి సీఐ జానకిరాంరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం లోని తెలంగాణ సాం ఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మొబైల్ ద్వారనే ఆదిక నేరాలు జరుగుతున్నాయని అన్నారు. సాంకేతి కతను ఆసరాగా చేసుకొని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, చిన్న పిల్లలపై నేరాలు ఎక్కువయ్యాయని విశృంక పాశవికమైన ఆలోచనల విధానాల వలన ఇటువంటివి చోటు చేసుకుంటున్నాయని అన్నారు. వీటి కట్టడికి చట్టాల ద్వారానే కాక మానవుల మనస్సుల్లో మార్పు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు పవన్ కుమార్, లింగారెడ్డి, ప్రిన్సిపాల్ స్వరూప, ఉపాధ్యాయులు. విద్యార్థులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహణ కార్యక్రమము



**నస్పూర్(జనంసాక్షి):** నస్పూర్ లోని మార్టిన్ గ్రామర్ హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ రావు పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులతో కలిసి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమము గురువారం నిర్వహించారు.ఈ సందర్భం గా ఎస్ఐ విదార్థులకు సైబర్ క్రైమ్ వలలో పడకుండా ఉండే నివారణ చర్యలను వివరించారు.సైబర్ క్రైమ్ బారిన పడిన వెంటనే డయల్ 1930,1905 కి ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

## హనుమకొండలో రోడ్డెక్కిన ప్రైవేట్ కళాశాలలు




**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 06, (జనంసాక్షి) :** ప్రభుత్వం విడుదల చేయని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు హనుమకొండలో రోడ్డెక్కాయి. డిగ్రీ అండ్ పీజీ కాలేజీల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్. సుందర్ రాజ్ యాదవ్ నేతృత్వంలో కళాశాలలకు తాళం వేసి నిరవధిక బంద్ చేపట్టి, కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుందర్ రాజ్ మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకా యిలు విడుదలలో ప్రభుత్వం జాప్యం చేయడంతో కళాశాలలు, అధ్యా పకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి కళాశాలలు నడుపుతున్న పరిస్థితి ఏర్పడిందని, వేతనాలు, అద్దెలు, బిల్లులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. యాజమాన్య ప్రతినిధులు కలెక్టర్ స్నేహ శబరిష్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వేణుమాధవ్, సంజీవ్ రెడ్డి, నారాయణ రెడ్డి, హరేందర్ రెడ్డి, శ్రీనివాస్‌తో పాటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమానులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**రాయపర్తి,నవంబర్ 06(జనంసాక్షి):** రైతులు పండించిన ప్రతి గింజ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుం దని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు.రాయపర్తి మండలంలోని జగన్నాథపల్లి,బాల్ నాయక్ తండా,సన్నూర్, వెంకటేశ్వర పల్లి,మొరిపిరాల ,కిష్టాపురం, పోతిరెడ్డిపల్లి, కాట్రపల్లి,బురాన్ పల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వ కోనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు.రంగు మారిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,రైతుల సంక్షేమ ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారాని అన్నారు.ఏ సమస్య వచ్చిన నేరుగా తనను సంప్రదించాలని,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు



.ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్,సీనియర్ నాయకులు నగునురి అశోక్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పుల్లరి దామోదర్, ఖాజామియా, మహిళా నాయకులు వనజా రాణి,మాజీ ప్రజా ప్రతినిధులు,మండల ముఖ్య నాయకులు,రైతులు,రైతు అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

### జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ రెడ్డి



**పాలకుర్తి, నవంబర్ 06 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత మహిళా సంఘ సభ్యులపై ఉందని, జిల్లా వయోజన విద్య అధికారి ఆవుల విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల మండల సమైక్య భవనంలో 'ఉల్లాస్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా "అమ్మకు అక్షరమాల" కార్యక్రమంపై వివో ఏ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ మహిళా గ్రూప్ సంఘాలలో ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వివోఏలు కృషి చేయాలన్నారు. ఉల్లాస్ ఆప్ ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పేందుకు ఓబిలు, వివోఏలు తమ గ్రామాల్లో వాలంటీర్లను సమన్వయపరచి అక్షర కేంద్రాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పోతుగంటి నరసయ్య. మండల సమైక్య అధ్యక్షురాలు గునిగంటి భాగ్యలక్ష్మి. కార్యదర్శి బేజాడి సుమలత. వివోఏలు. మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అడెల్లి పోచమ్మ అమ్మవారి సన్నిధిలో భక్తి పాటలతో అలరించిన గాయకులు



**సారంగాపూర్, నవంబర్ 6 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని శ్రీ మహా అడెల్లి పోచమ్మ విగ్రహ పున: ప్రతిష్టాపన మహెూత్సవ నవంబర్ 7 శ్రీ చంద్ర శేఖర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడంతో ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు రోజుల నుండి యజ్ఞ యాగాలు పూజా కార్యక్రమాలు, చిన్నారుల నృత్యాలు భక్తుల కొరకు ఆలయ కమిటీ స్థానిక గాయకులతో ఆటపాటలు సంస్కృతిక కార్యక్రమాల ద్వారా భక్తులను అలరించారు. మణికంఠ మ్యూజికల్ గ్రూప్ గాయకులు రోజు అమ్మవారి పాటలు పాడుతూ నిత్యం వేల సంఖ్యలో వచ్చే భక్తులను రంజింపజేశారు. గాయకులు లక్ష్మారెడ్డి, భీమన్న, నవీన్ భీమన్న అన్ని గ్రామాల భజన గాయకులు ఉన్నారు. ప్ర తిరోజు ఓపికతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆలయ కమిటీ అభినందించారు.

# శాంతిఖని గనిని సందర్శించిన విద్యార్థులు

**బెల్లంపల్లి, నవంబర్ 6, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గనిని గురువారం బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు విద్యా పర్యటనలో భాగంగా సందర్శించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదర్, ఘని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, సేఫ్టీ ఆఫీసర్ రాజు వర్యవేక్షణలో విద్యార్థులకు బొగ్గు గనుల ప్రాంతంలో బొగ్గు తవ్వకాల ప్రక్రియ, యంత్రాల వినియోగం, భూగర్భ గనుల నిర్మాణం, కార్మికుల భద్రతా చర్యల గురించి ప్రత్యక్షంగా వివరించారు. అలాగే గనుల అధికారులు విద్యార్థులకు బొగ్గు తవ్వక విధానం, విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గు ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ చర్యలు, సింగరేణి కాలరీస్ కంపెనీ యొక్క సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఇలాంటి విద్యా పర్యటనలు విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, పరిశీలనా దృష్టి, సామాజిక బాధ్యతాభావం పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయి అన్నారు. ఈ పర్యటనలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విలువైన అనుభవాన్ని పొందారు. ఈ పర్యటనకు సహకరించిన ప్రాజెక్ట్ ఆఫీస్, మేనేజర్, సేఫ్టీ ఆఫీసర్, మరియు అధికారులకు పాఠశాల తరుపున డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ రాజ రమేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# కార్మికుల సమస్యల పరిష్కారానికై అన్ని యూనియన్ సంఘాలు కలిసి రావాలి

### పిలుపునిచ్చిన ఏఐటియూసీ నాయకులు




**రామకృష్ణాపూర్, నవంబర్ 06 (జనంసాక్షి):** సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని యూనియన్ సంఘాలు కలిసి రావాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సిహెచ్పీ లో ఫిట్ సెక్రటరీ హరిరామకృష్ణ ఆధ్వర్యంలో పలు డిమాండ్లపై ధర్నా నిర్వహించి సిహెచ్పీ ఇంచార్జ్ చంద్రమౌళికి నాయకులు మెమొరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ మాట్లాడుతూ సింగరేణిలో మెడికల్ బోర్డు ను ఏర్పాటు చేయాలని, మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం ఇచ్చి ఉద్యోగం కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను తక్షణమే నిర్వహించాలని, ఓవర్మేన్ ఉత్తీర్ణత సాధించిన సీనియర్ మైనింగ్ సర్దార్లకు డిప్లొమా హెూల్డర్లకు ఓవర్మేన్ పదోన్నతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, ఫిట్ కమిటి సభ్యులు సిరాజ్, అబ్బాస్, నరేంద్ర, సీతారామారావు, శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, ఎర్రేశ్వర్ రావు, శ్రీకాంత్, రాజేంద్ర ప్రసాద్, రవళి, వైష్ణవి, భవాని, కార్మికులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా ఐజేయూ కౌన్సిల్ మెంబర్ గా కేశెట్టి వంశీకృష్ణ ఎన్నిక



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 6, (జనంసాక్షి):** టియుడబ్ల్యూజే (ఐజేయు) మంచిర్యాల జిల్లాకు చెందిన కేశెట్టి వంశీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఐజేయు కౌన్సిల్ స్టేట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవీంద్ర శేషు ఒక ప్రకటనలో తెలిపారు. ఐజేయూ స్టేట్ కౌన్సిల్ ఎన్నికలలో మంచిర్యాల జిల్లా నుండి ఒకే ఒక్క నామినేషన్ వేయడంతో వంశీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. అభి నందించిన జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్ష కార్యదర్శులు .ఐజేయు కౌన్సిల్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కేశెట్టి వంశీ కృష్ణ ను టీయూడబ్ల్యూజే జిల్లా అద్యక్షుడు డేగ సత్యం,ప్రధాన కా ర్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాశ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అభినందించారు.

# చెకుముకి పోటీల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**పాలకుర్తి, నవంబర్ 06 (జనంసాక్షి):** విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు చెకుముకి పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయని. మండల విద్యాశాఖాధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో జన విజ్ఞాన వేదిక కన్వీనర్లు తాళ్లపల్లి నీలకంఠం, జీ. శ్రీహరిలతో కలిసి ఎంఈఓ నర్సయ్య చెకుముకి పోటీల వాల్పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు ఈ నెల 7న చెకుముకి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్షలు 8.9, 10 తరగతుల విద్యార్థులు మాత్రమే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 21న మండల స్థాయిలో 28న జిల్లా స్థాయిలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని మౌన నిరసన

- బీసీల రిజర్వేషన్ పై కేంద్రం దోబూచులాట
- కేంద్రంపై మండిపడుతున్న బీసీ సంఘాలు

**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు దోబూచులాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలో బీసీ సంఘం ఆద్వర్యంలో బీసీ సంఘం కార్యాలయ ఆవరణ ముందు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ మౌన దీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూదోబూచులాట ఆడుతుందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే విదంగా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని హెచ్చరించారు. బీసీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఆదివాసి ఎరుకలను పట్టించుకోని అధికారులు

**ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాపు**

**బెల్లంపల్లి, నవంబర్ 6, (జనంసాక్షి) :** ఆదివాసి ఎరుకల అభివృద్ధిని అధికారులు పట్టించుకోవడం లేదని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాపు ఆరోపించారు. గురువారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం మంచిర్యాల జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయ మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి ఎరుకల కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వందల సంవత్సరాల నుంచి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక, వ్యవసాయం చేసుకోవడానికి సరైన ప్రభుత్వ భూములు లేక, కుటుంబాలను పోషించుకోలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆదివాసి ఎరుకల కుటుంబాలకు చెందిన పోడు భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయాలన్నారు. ఇల్లు లేని నిరుపేద ఆదివాసి ఎరుకల కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఆదివాసి ఎరుకల కుల సంఘంకు ప్రతి నియోజక వర్గ కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నారు. ఉద్యోగాలలో ఆదివాసి ఎరుకలకి ప్రాధాన్యత నివ్వాలన్నారు. జిల్లాలోని చెన్నూర్, మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గాల గిరిజన విద్యార్థుల సౌకర్యార్థం అనుకూల సౌకర్యాలు ప్రభూత్వ భూములు ఉన్న బెల్లంపల్లిలో గిరిజన సంక్షేను పాఠశాల ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలన్నారు. ఆదివాసి ఎరుకల కులాల అభివృద్ధి, సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వ వడ్డీలేని బ్యాంకు రుణాలను ఇవ్వాలి. విద్యా, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎరుకల కులాలకు ఎస్టీ రిజర్వేషన్ ప్రతిపాదికను తగు ప్రాధాన్యత నివ్వాలన్నారు. బెల్లంపల్లి పట్టణంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లను నెరవేర్చకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి లోకిని రవి, జిల్లా ఉపాధ్యక్షులు




దుగ్యాల పోషం, రాష్ట్ర సహాయ కార్యదర్శి దుగ్యాల రాము, నెన్నెల మండల అధ్యక్షులు దుగ్యాల మహేందర్, బెల్లంపల్లి మండల అధ్యక్షులు శ్రీరాములు రమేష్, నస్పూర్ మండల అధ్యక్షులు కెంసారపు సారయ్య, నస్పూర్ మండల ఉపాధ్యక్షులు దుగ్యాల సంతోష్, జైపూర్ మండల అధ్యక్షులు ఉంద్రల ఎల్లయ్య, జైపూర్ మండల ఉపాధ్యక్షులు కల్లి సమ్మయ్య, హాజీపూర్ మండల అధ్యక్షులు కుర్ర రాజేష్, కన్నెపల్లి మండల అధ్యక్షులు శ్రీరాముల ముత్తేష్, శ్రీను, సమ్మయ్య, జగన్నదుల పోశం, జాంతు అజయ్, దుగ్యాల రాజ్ పాల్ , జగన్నాదుల శేఖర్, దుర్గమ్మ, మదునక్క, సువర్ణ పాల్గొన్నారు.

# తాటికొండ బీటి రోడ్డు గుంతలమయం

చేయించారు. 2025 మార్చి16న స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో 800 కోట్ల నిధుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడా నికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే రోజు 15 కోట్లతో మంజూరైన తాటికొండ రోడ్డు పనులకు ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి తాటికొండ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఇన్ని సంవత్సరాలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి వల్ల రోడ్డు మంజూరైందని, ఇక పనులు ప్రారంభిస్తారని ఆశపడ్డ ప్రజలకు నిరాశే మిగిలింది. సీఎం శంకుస్థాపన చేసి 7 నెలలు అయినా రోడ్డు పనులు ప్రారంభం కాక పోవడంతో ప్రయాణికులు, వాహనదారులు నిరుత్సా హంగా ఉన్నారు.గ్రామంలో ఉన్న మాజి ప్రజా ప్రతినిధు లు , నాయకులు, మేధావులు రోడ్డుపనులు ప్రారంభిం చేలా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కడియం శ్రీహరి తాటికొండరోడ్డు వేయించేలా కాంట్రాక్ట ర్ తో మాట్లాడి పనులు ప్రారంభించేలా కృషి చేయాలని తాటికొండ, కొత్తపల్లి, జిబితండా, గాలిగుట్ట తండా,జిట్టగూడెం తదితర గ్రామాలప్రజలు,వాహనదా రులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# అడ్డుగా ఉన్న మొక్కలు తొలగింపు

నిత్యం వాహనాలు ద్వారా ప్రయాణాలను కొనసాగిస్తున్నారని ఎప్పుడు ఏ ప్రమాదం మూలమలుపుల వద్ద పొంచి వస్తుందో అని భయానికి గురవుతతూ ప్రయాణాలను కొనసాగిస్తున్నామని జనంసాక్షి కీ తెలపగా ఈ విషయాన్ని వెంటనే సంబంధిత అధికారులకు తెలపడంలో కృషిచేసిన ‘ జనంసాక్షి’ దినపత్రికకు వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు. మూలమలుపుల వద్ద పూర్తిస్థాయిలో వాహనాల రాకపోకలు కల్పించే విధంగా పిచ్చి మొక్కలను తొలగించాలని వారు కోరారు.

## శ్రీశైలం భ్రమరాంబ మల్లి కార్జున స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట, నవంబర్ 6(జనం సాక్షి):** కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ మల్లి కార్జున స్వామిని నర్సంపేట నియోజకవర్గ, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు దర్శించుకున్నారు.శ్రీ శైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన రమేష్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, నర్సంపేట, నల్లబెల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు గజ్జి రాజు, వైనాల అశోక్, నాయకులు పాలాయి రవికుమార్, మాధవరెడ్డి, బైరి మురళి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ అమీరొద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా అడెల్లి మహా పోచమ్మ ప్రతిష్టాపనోత్సవం

ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి. ఇందుకు కారణం వాటిలో ఎక్కడ కూడా సిమెంటు, ఇటుక వంటివి వాడకుండా కేవలం రాళ్లతోనే నిర్మాణాలను చేపట్టడం. ఇప్పటికీ ప్రసిద్ధి చెందిన చాలా ఆలయాలు కృష్ణశిలలతోనే నిర్మిస్తున్నారు. ఈ శిల మృదువుగా, చెక్కడానికి మెత్తగా ఉంటుంది. ఫినిషింగ్ కూడా చెక్కుచెదరకుండా వస్తుంది. అలాగే వందల ఏళ్లపాటు నిలిచి ఉండే మన్నిక ఈ రాయిలో ఉంటుందని కాంట్రాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నారు. సిమెంట్ నిర్మాణంతో పోలిస్తే, కృష్ణశిలలతో నిర్మాణం చాలా వ్యయంతో కూడుకుని ఉంటుంది. అడెల్లి ఆలయాన్ని రూ.6 కోట్ల 60లక్షలతో నిర్మించారు.

**విశాలమైన మండపం...**

ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఉమ్మడిజిల్లాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్‌ల నుంచి అడెల్లి పోచమ్మ వద్దకు భక్తులు భారీగా వస్తుంటారు. ప్రతీ ఆదివారం అమ్మవారి సన్నిధి వేలాదిమంది భక్తులతో నిండిపోతుంది. ఈనేపథ్యంలోనే నూతన ఆలయాన్ని విశాలంగా నిర్మించారు. ఒకేసారి వందలసంఖ్యలో భక్తులు దర్శించుకునేలా మండప నిర్మాణం చేపట్టారు. గర్భగుడి, అర్ధమండపాన్నీ విశాలంగానే నిర్మించారు.

**పూర్వజన్మ సుకృతం : లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి, ఆలయ నిర్మాణ కాంట్రాక్టర్**

నిర్మల్‌లోని బంగల్‌పేట



మహాలక్ష్మి ఆలయాన్ని తొలిసారి కృష్ణ శిలలతో నిర్మించాం. ఆ అమ్మవారి ఆశీస్సులతో అడెల్లి పోచమ్మ ఆలయాన్నీ కట్టే అదృష్టం దక్కింది. అలాగే ఈ ఆలయాన్నీ కృష్ణశిలలతోనే నిర్మాణం చేపట్టాం. ఆలయ నిర్మాణ సమయంలోనే వివిధ జిల్లాలు, మహారాష్ట్ర నుంచి చాలామంది వచ్చి సందర్శించారు. అమ్మవారి ఆలయ నిర్మాణం చేపట్టే అదృష్టం దక్కడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం.

# గ్రామ కాంగ్రెస్ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గా లక్క విజేందర్...

**చెన్నారావుపేట, నవంబర్ 6(జనం సాక్షి):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు.గ్రామ కాంగ్రెస్ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గా లక్క విజేందర్ ను ఎన్నుకున్నారు. ఇటీవల గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన నూతన అధ్యక్షులు కంది నారాయణ రెడ్డి మాట్లాడుతూ చెన్నారావుపేట గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. గౌరవ అధ్యక్షులుగా తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కోల విజయ్, ఉపాధ్యక్షులుగా తోట రాము, ధరమ్ సోతు ఆల్య, జంగిలి సంపత్, కోశాధికారిగా మాచర్ల ఎల్ల గౌడ్, సంకటి చంద్రమౌళి, సహాయ కార్యదర్శిగా సిద్ధ క్రాంతి కుమార్, గోపు శ్రీనివాస్ రెడ్డి, జెట్టబోయిన వీరభద్రయ్య, కార్య వర్గ సభ్యులుగా కెంచ కుమారస్వామి, బొంత శ్రీను, ఆరె కట్టయ్య, వనపర్తి చేరాలు, ఉప్పుల వీర స్వామి, లక్క స్వామిలను బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అంగరంగ వైభవంగా ఆడెల్లి పోచమ్మ విగ్రహ పున: ప్రతిష్ట మహొత్సవం





## పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరిరావు

**సారంగాపూర్, నవంబర్ 6 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా,సారంగాపూర్: మండలంలోని ప్రసిద్ధి చెందిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారి పునః ప్రతిష్టాపన వేడుకలు కొనసాగుతున్నాయి. గురువారం నాల్గవరోజు ఉదయం వేదపండితులు చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాల మధ్య వేదపండితుల మంత్రోత్సవాలతో నిత్యవిధి, చండీ హెూమం, మూల మంత్ర హెూమం, సామూహిక కుంకుమార్చన చేసారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ హరిరావు అమ్మ వారిని దర్శించుకొని వారి ఆధ్వర్యంలో అన్నదాన వితరణ చేసారు. ఆలయ పరిసరాలు భక్త జనంతో నిండిపోయాయి భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ప్రాకారపు మండలంలో సామూహిక కుంకుమ అర్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన శుక్రవారం ఉదయం నాలుగు గంటలకు ప్రాణ ప్రతిష్ట చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాలు అర్చనలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ పరిసరాల్లో ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ సింగం బోజా గౌడ్, ఈవో భూమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ్ భీమ్ రెడ్డి, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, కాంట్రాక్టర్ లక్కడి జగన్ మోహన్ రెడ్డి,నాయకులు ఐర నాయనారెడ్డి,దశరథ రాజేశ్వర్, మాధవ్ రావు, ఉట్ల రాజేశ్వర్,భోల్లోజి నర్సయ్య,ఓ నారాయణ రెడ్డి,రాజేశ్వర్ రావు, మారుతి, విలాస్ రావు, భూమారెడ్డి, పవర్ రాజు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భీమదేవరపల్లి కాంగ్రెస్ నేతలు

**కృష్ణానగర్లో పాదయాత్రతో ప్రజలతో మమేకం**



**భీమదేవరపల్లి, నవంబర్ 6 (జనం సాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమానికి హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని కృష్ణానగర్ ప్రాంతంలో ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవాలని నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కొలుగూరి రాజు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలు తెలివైన ఓటర్లు. అభివృద్ధి, ప్రజాకేంద్రీకృత పాలనకు మద్దతు ఇస్తున్నారు. తెలంగాణకు నిజమైన సేవ చేయగల శక్తి కాంగ్రెస్‌కే ఉంది. అన్నారు.నవీన్ యాదవ్ విజయం కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన కోరారు. కృష్ణానగర్ ప్రాంతంలో భీమదేవరపల్లి మండలం కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొని, పార్టీ విజయానికి కృషి చేశారు.

# క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం

● **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**


**నిర్మల్ బ్యూరో నవంబర్6(జనం సాక్షి) :** క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం సోన్ మండలంలోని లెఫ్ట్ పోచంపాడ్ గ్రామంలోని,తెలంగాణ బాలికల సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలో 11వ రాష్ట్ర జోనల్ లెవెల్ స్పోర్ట్స్,గేమ్స్ మీట్ 2025- 26 క్రీడా పోటీల కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జోన్ పరిధిలో నాలుగు జిల్లాలకు చెందిన 1190 మంది విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో పాల్గొనబోతున్నారని తెలిపారు.క్రీడా స్ఫూర్తిని నిలబెడుతూ,ఆటల పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జీవితంలో గెలుపోటములు సహజమని, ఓడినవారు నిరాశ చెందకుండా గెలుపు కోసం మళ్లీ ప్రయత్నిస్తూ, గెలుపొందిన వారు మరింత మంచి ఫలితాలు సాధించేలా పట్టుదలతో కృషి చేయాలన్నారు.ఈ క్రీడల్లో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని వివరించారు.బాలికలు, బాలురితో సమానంగా విద్యార్థి




దశ నుంచే క్రీడలను జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. క్రీడల వల్ల శారీరక మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో బాలికలు అన్ని రంగాలలో పైచేయి సాధిస్తున్నారని తెలిపారు.ఇటీవలి మహిళా క్రికెట్ ప్రపంచ కప్ విజేతగా భారత దేశ మహిళా జట్టు నిలవడం ఉదహరిస్తూ, బాలికలు క్రీడలను కెరీర్ గా ఎంచుకోవాలని సూచించారు.క్రీడల అభివృద్ధికి పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని,ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకుంటూ క్రీడల్లోపాలుపంచుకోవాలని తెలిపారు.క్రీడల్లో భాగస్వామ్యం అవ్వడం ద్వారా పొందిన ధ్రువీకరణ పత్రాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సులువు అవుతుందని తెలిపారు.విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో చదువును ఆపవద్దని,ఉన్నత చదువులు చదివిన వారికి ఎన్నో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు.పోటీలలో పాల్గొనబోయే విద్యార్థులకు,కార్యక్రమ నిర్వాహకులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఆటలు ఆడాలని తెలిపారు.క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని వివరించారు.గతంతో పోలిస్తే క్రీడల్లో బాలికల భాగస్వామ్యం పెరిగిందని తెలిపారు.జాతీయ జెండా,కార్యక్రమ జెండాలను కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఆ తర్వాత తొలి రోజు నిర్వహిస్తున్న క్రీడలలో పాల్గొంటున్న విద్యార్థులను పరిచయం,చేసుకొని వాలీబాల్ ఆడటం ద్వారా క్రీడా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న,డిఐఈఓ పరశురాం,డివైస్ఓ శ్రీకాంత్ రెడ్డి,తహసిల్దార్ మల్లేష్, ఇతర అధికారులు, విద్యార్థులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పగలే వెన్నెలాయే...

**పాలకుర్తి, నవంబర్ 06 (జనంసాక్షి) :** గ్రామ పంచాయతీలకు విద్యుత్ భారం పడుతుందని పంచాయితీ అధికారులు ఆందోళన చెందుతుంటే, మరోపక్క పట్ట పగలే విద్యుత్ దీపాలు వెలుగుతున్న వైనం. గురువారం పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాకు ఇరువైపులా చౌరస్తా నుండి జనగామ రోడ్డుకు వెళ్లే రూటు. చౌరస్తా నుండి మొండ్రాయి వెళ్లే రూటు. చౌరస్తా నుండి తొర్రూరు వెళ్లే రూటు. రాజీవ్ చౌరస్తా నుండి స్టేషన్గన్పూర్ వెళ్లే రూట్ లలో పగలు వీధిలైట్లు వెలుగుతుండడంతో గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి అయిందంటే కొన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు వెలుగక. ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు పలుమార్లు పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేని దాఖలాలు ఉన్నాయి. అయితే రాజీవ్ చౌరస్తా నుండి రోడ్లకు ఇరువైపులా పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతుండడంతో ఇది పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యమే అంటున్నారు పాలకుర్తి గ్రామస్తులు...



## మేడారం జాతరలో ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

● **జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు**

**ములుగు ప్రతినిధి, నవంబర్ 06(జనంసాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, జనవరి 2026 లో జరిగే, మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పటిష్టమైన ప్రణాళిక తయారులోని భాగంగా, గురువారం మేడారం గ్రామాన్ని సందర్శించి, మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుకు స్థలాల పరిశీలన జరిగింది. ఈ జాతరలో 30 ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని ,వైద్య శిబిరాలకు సిబ్బందిని ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి సమకూర్చుకుంటున్నామని, మందులను, పరికరాలను, బెడ్స్ మొదలగు విషయాల గురించి చర్చించి పటిష్టమైన ప్రణాళికలను తయారుచేసి, జాతరలో భక్త జనాలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రణాళికలను తయారు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, డెమో సంపత్, డిపిఎం సంజీవరావు హెల్త్ అసిస్టెంట్ తిరుపతయ్య మరియు డిఇఓ కిరణ్ మొదలగువారు పాల్గొన్నారు.






## నర్సంపేట కళాశాలల్లో డీఐఈఓ తనిఖీ

**ఆన్ లైన్ రిపోర్టుల నమోదు**

**నర్సంపేట నవంబర్ 6 ( జనం సాక్షి) :** ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో ప్రయోగశాలలు మరియు రికార్డుల నిర్వహణలో ఇంటర్ బోర్డు ఆదేశాలను తప్పక పాటించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం వరంగల్ జిల్లాలోని ఖానాపూర్ మాడల్ జూ. కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు నర్సంపేట ట్రైబల్ వెల్ఫేర్ , మైనారిటీ కళాశాలలను సందర్శించారు. ఆయా కళాశాలల్లో తనిఖీ నిర్వహించి ఆన్ లైన్ లో రిపోర్టుల నమోదు చేసారు. అడ్మీషన్ల ప్రక్రియ, తరగతుల నిర్వహణ, ఆన్ జాబ్ ట్రైనింగ్ , భౌతిక వసతులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, అంతర్గత పరీక్షలు తదితర అంశాలను పరిశీలించారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహ నాలను అదుపులో తీసుకున్న సీఐ

**నర్సంపేట నవంబర్ 6 ( జనం సాక్షి) :** నర్సంపేట పట్టణంలోని బస్టాండ్ సెంటర్ లో చేసిన వాహన తనిఖీలు బాగంగా నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 11 వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు . టౌన్ సిఐ రఘుపతి రెడ్డి .గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే కటిన చర్యలు తీసుకోబడతాయని అదేవిధంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రుల మీద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్ . సిబ్బంది పాల్గొన్నారు

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్ర భాగాన నిలపాలి



● **జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్**

**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 06(జనం సాక్షి):** జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన నిలపాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరం లో వైద్యాధికారులు, నర్సింగ్ ఆఫీసర్స్, సూపర్ వైజర్ సిబ్బంధి తో మాత శిశు సంరక్షణ, క్షయ వ్యాధి నియంత్రణ పైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో సాదారణ ప్రసవాలా పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి సాదారణ ప్రసవం వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిపించాలని, ఇందుకొరకై జిల్లాలో బయ్యారం, కొత్తగూడ, గూడూర్, డోర్నకల్, తొర్రూర్, దంతాలపల్లి, నెల్లికుదురు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాదారణ ప్రసవాల ప్రోత్సాహక' కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంధి పైన తెల్పిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గర్భిణీలను తరలించి ప్రసవాలను చేయించాలని, గర్భిణి ల ప్రసవ%శీ% కోసం అంచనా వేసిన తేదీ పట్టికలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సిబ్బంది వద్ద వుండాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంధితో ఈ నెలలో ఎన్ని సాదారణ ప్రసవాలను చేయిస్తారని అడుగుతూ ఒక వేళ చేయని ఎడల చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. అనంతరం క్షయవ్యాధి నియంత్రణ పై జరిగిన సమీక్షా సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విధిగా తెమడ పరీక్షలు నిర్వహించి, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స ను అందించాలని తెలిపారు. క్షయ వ్యాధిని (టీబీ) అంతమొందించేందుకు క్షయ రహిత సమాజమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించిందని 2030 నాటికి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్య క్రమం ద్వారా ఈ వ్యాధి నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపడుతుందని. ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు టీబీ రోగులకు పోషకాహారానికి ఆర్థిక సాయం అందించనున్నారని, జిల్లాలో టీబీ రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగు తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ క్షేత్ర స్థాయి సిబ్బంధి క్షయ నివారణలో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ సమావేశములో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డాక్టర్లు విజయకుమార్, శ్రవణ్ కుమార్, ప్రత్యూష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు, రాజు, గీత, పురుషోత్తమ్, శారద, రామకృష్ణ, స్వామి, ఎన్హెచ్ఎం డిపిఓ నీలోహన, టిబి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, నర్సింగ్ ఆఫీసర్స్, సూపర్ వైజర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి బాధితులను పరామర్శించింది కనబడలేదా?

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



**శాయంపేట, నవంబర్ 6 (జనం సాక్షి) :** బీఆర్ఎస్ పార్టీలో, వర్గపోరులో ముందు ఉండాలని ఉద్దేశంతోనే ఎమ్మెల్సీ మధుసూదనాచారి ప్రజా ప్రభుత్వంపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. అకాల వర్షాలకు ముంపు బాధితులను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించింది వారికి కనబడలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఏనాడైనా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించారా...? బాధితులను మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యక్షంగా పరామర్శించిన దాఖలాలు ఉన్నాయా...? ఏకకాలంలో పెద్ద మొత్తంలో రైతులకు లక్షలలో రుణమాఫీ చేసిన పరిస్థితి ఉందా...? వీటికి ఎమ్మెల్సీ మధుసూదనాచారి సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.